teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 414 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 27 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురువనున్న వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి



హైదరాబాద్, జూన్ 26తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రత, ఉక్కపోత ఉంటుండగా సాయంత్రం నుంచి మాత్రం జోరు వానలు పడుతున్నాయి. గత కొద్దిరోజులుగా నగరంలో ఇదే జరుగుతోంది. సాయంత్రం వర్షాలు కురుస్తోండటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. లోతట్టు ప్రాంతాలు మిగతా 2 లో



రుణ యాప్ నుంచి వరుసగా ఫోన్లు వస్తుండడంతో కొందరు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరికొందరు ఫోన్లు స్విచ్ఛాప్ చేసి అజ్ఞాతంలోకి వెళ్తున్నారు. మరికొందరు అదృశ్యమవుతున్నారు. వీరు ఎక్కడికి వెళ్లారో తెలీక వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్లతో పాటు వ్యాప్తంగా గత ఆరు మాసాలలో రుణ యాప్ బాధితులలో 200 మంది కనిపించకుండా పోయారు ఈ మేరకు వేర్వేరు పోలీస్ రాణాలలో వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదులు చేశారు. రుణ యాప్ ద్వారా అప్పులు తీసుకోవద్దని ఎట్టి పరిస్థితులలో ఫోన్ కాంటాక్ లిస్ ఇవ్వార్దని పోలీసులు చెబుతున్నారు. వేధింపులు మొదలైతే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు

# లోన్ యాప్ డేంజర్ బెల్

## ముందు అప్పులు, ఆనక వేధింపులు

- బంధుమిత్రులకు మార్ఫింగ్ ఫొటోలు వరుసగా పోన్లు చేస్తూ బెదిరింపులు
- రోజురోజుకూ పెరుగుతున్న ఆత్మహత్యలు
- అజ్ఞాతంలోకి వెళ్తున్న మరికొందరు బాధితులు
- బలవుతున్న కట్టడి చేయడంలో పోలీసులు విఫలం
- కేసులు పెట్టినా. అరెస్టు చేసినా ఆగని దందా
- రిజర్వ్ బ్యాంకు నిబంధనలు యదేచ్ఛగా బేఖాతరు
- పాలకుల నుంచి కూడా చర్యలు శూన్యం



తెలంగాణ బ్యూరో, జూన్ 26 (తీన్మార్ న్యూస్): ఎలాంటి వ్యయ ప్ర యాసలు లేకుండా, వ్యక్తిగత పూచీకత్తు కూడా లేకుండా రుణాలు ఇస్తున్న యాప్ నిర్వాహకులు చివరకు దారుణాలకు తెగబడుతున్నారు. రుణం ఇచ్చేముందు ఆధార్ కార్డు, సెల్ కాంటాక్ట్ లిస్ట్ కావాలంటూ అనుమతులు తీసుకుంటున్నారు. నాలుగు రోజులకే ఫోన్ చేసి అసలు, వడ్డీకట్టాలం టూ ఒత్తిడి తెస్తున్నారు. వారం, పదిరోజుల వరకు మిగతా 2 లో



## తెలంగాణ పూర్తిస్థాయి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్..?

### త్వరలో ప్రకటించనున్న కేంద్రం

తెలంగాణ బ్యూరో, జూన్ 26 (తీన్మార్ న్యూస్ ): సీపీ రాధాకృష్ణన్ ను తెలంగాణ పూర్తిస్థాయి గవర్నర్ గా కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. జారండ్ గవర్నర్ గా కొనసాగుతున్న రాధాకృష్ణన్ ప్రస్తుతం తెలంగాణ, పుదుచ్ఛేరికి ఇన్ చార్జిగా ఉన్నారు. ఆయన తెలంగాణలో పూర్తి స్థాయి గవర్నర్ గా కొనసాగాలని కోరుకుంటున్నారని తెలుస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం మిగతా 2 లో

## విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5% రిజర్వేషన్

### ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

.. వివరాలు 2లో



## 2వ సారి లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

### ఓటింగ్ కోసం ఒత్తిడి లేకపోవడంతో వాయిస్ ఓటుతో ఎన్నిక

18వ లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా బుధవారం తిరిగి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ఎంపీ కె.సురేష్‌ను పోటీకి దింపిన ప్రతిపక్షాలు సభలో ఓటింగ్ కోసం ఒత్తిడి చేయకపోవడంతో ఆయన వాయిస్ ఓటుతో ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికైన తర్వాత, ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శ్రీ బిర్లాను స్పీకర్ కుర్చీపైకి తీసుకెళ్లారు.

న్యూ ఢిల్లీ, జూన్ 26 (తీన్మార్ న్యూస్): బిర్లా గతంలో గత లోక్‌సభలో స్పీకర్‌గా పనిచేశారు. తన ప్రసంగంలో, శ్రీ ఓం బిర్లా తనకు మళ్లీ స్పీకర్‌గా పనిచేసే అవకాశం ఇచ్చినందుకు మరియు తనపై తమకున్న నమ్మకానికి సభలోని సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటరీ విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలను సుసంపన్నం చేయడం తన ప్రాధాన్యత అని ఆయన ఉద్ఘాటించారు. 18వ లోక్‌సభ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వేడుకలకు ప్రాతినిధ్యం వహిస్తుందని, 64 కోట్ల మంది ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఎన్నికలలో పాల్గొంటున్నారని మిగతా 2 లో



## ఓరుగల్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అడుగులు

### 28న ప్రాజెక్ట్ పై జిల్లాలోనే రివ్యూ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

### గ్రేటర్ వరంగల్లో ఇప్పటికీ ఓపెన్ డ్రైన్ సిస్టమే

ఓరుగల్లు మహానగర కలల ప్రాజెక్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అడుగులు పడ్తున్నాయి. హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలిచే వరంగల్లోని గ్రేటర్ సిటీలో ఇప్పటికీ అండర్ డ్రైనేజీ సిస్టం లేదు. ఎక్కడ చూసినా ఓపెన్ మోరీలే దర్శనమిస్తున్నాయి. దశాబ్దాలుగా రాజకీయ పార్టీలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఎన్నికల హామీగా మారింది.

వరంగల్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి రాష్ట్రంతోపాటు పదేండ్ల ప్రత్యేక తెలంగాణలోనూ ముఖ్యమంత్రులు జిల్లా పర్యటనల్లో మాటలు తప్ప, చేసింది లేదు. కాగా, ప్రస్తుతం ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పనులకు అడుగులు వేస్తున్నారు. రెండు రోజుల్లో ఈ ప్రాజెక్ట్‌పై అధికారులతో చర్చించేందుకు సీఎం వరంగల్ రానున్నారు. దీంతో ఇక్కడి జనాల్లో డ్రీమ్ ప్రాజెక్ట్‌పై ఆశలు చిగురించాయి. హైదరాబాద్ మిగతా 2 లో

### ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ల

## జారీలో జాప్యం

### ఫలితంగా ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ వాయిదా

### కన్వీనర్ కోటాలో అమలుకానున్న ఇంటర్నల్ స్లైడింగ్



తెలంగాణ బ్యూరో, జూన్ 26 (తీన్మార్ న్యూస్): ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ల జారీలో జాప్యమవుతుంది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) మొదలుకుని, ఇటు వర్సిటీల వరకు కాలేజీలకు గుర్తింపు జారీలో ఆలస్యమవుతుంది. ఫలితంగా ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ వారంపాటు వాయిదాపడింది. ఈనెల 27 నుంచి ప్రారంభంకావాల్సిన కౌన్సెలింగ్‌ను జూలై 4కు వాయిదావేశారు. పలు ఇంజినీరింగ్ కాలేజీలకు ఏఐసీటీఈ గుర్తింపును జారీచేయలేదు. లోపాలున్న కాలేజీలు గుర్తింపు పొందేందుకు ఈ నెల 30 వరకు మిగతా 2 లో



## సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

### ప్రభుత్వంతో జరిపిన రెండో దఫా చర్చలు సఫలం

హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జూనియర్ డాక్టర్లు (జూడాలు) సమ్మె విరమించారు. బుధవారం ప్రభుత్వంతో జరిపిన రెండో దఫా చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు జూడాలు ప్రకటించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హామీ మేరకు జూడాలు వెనక్కి తగ్గారు. కాగా, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో వసతి గృహాల మిగతా 2 లో



## కేసీఆర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడింది

### సింగరేణి లేని తెలంగాణను ఊహించుకోలేం

### సీపీఐ రాష్ట్ర నేత కూనంనేని కెసిఆర్ పై విమర్శలు

హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): సింగరేణి లేని తెలంగాణను ఊహించుకోలేమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. సింగరేణి ప్రత్యక్షంగా, పరోక్షంగా మిగతా 2 లో



## బస్సు ప్రయాణికుల చిల్లర సమస్యకు “ఆర్టీసీ” చెక్

### ఇకపై ఆర్టీసీ బస్సుల్లో యూపీఐ సర్వీసులు

### టికెట్‌కు సరిపోను డబ్బులు ఆన్ లైన్‌లో పేమెంట్ కు ఏర్పాట్లు

.. వివరాలు 2లో

## రాష్ట్రంలోని ఆసక్తిరేపుతున్న హుజురాబాద్ రాజకీయాలు

### ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేస్తుండడంతో రచ్చ రచ్చ

### పొన్నం ప్రభాకర్ పేరుతో బ్లాక్ బుక్ రాస్తానని పాడి కౌశిక్ ప్రకటన

### మంత్రి పొన్నం వర్సెస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిగా చర్చలు



హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని హుజురాబాద్ రాజకీయం ఆసక్తికరంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ వర్సెస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య ఎన్టిపిసి ప్లై యాష్ వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది. ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ రచ్చ కొనసాగిస్తున్నారు. పొన్నం ప్రభాకర్ కు పాడి కౌశిక్ రెడ్డి సవాల్, అవినీతి మిగతా 2 లో



## ఎమ్మెల్యేలు పార్టీ వీడుతున్న నేపథ్యంలో కేసీఆర్ అలర్ట్

### రెండు రోజులుగా ఎమ్మెల్యేలతో విడతల వారీగా సమావేశాలు

### మీటింగ్ లో మాట్లాడుకున్న అంశాలన్ని సీక్రేట్ : మల్లారెడ్డి

హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ వీడుతున్న నేపథ్యంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అలర్ట్ అయ్యారు. గత రెండు రోజులుగా ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో పార్టీ ఎమ్మెల్యేలతో విడతల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో మిగతా 2 లో

## తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమే

### విచారణలో వాస్తవాలు బయటకు రావద్దనే కమిషన్ రద్దుకు యత్నాలు

### కేసీఆర్‌పై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్



హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్‌పై టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం షాకింగ్ కామెంట్స్ చేశారు. తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమేనని

# 2వ సారి లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

**మొదటి పేజీ తరువాయి**

బిర్లా హైలైట్ చేశారు. ప్రజల ఆకాంక్షలు, ఆశలు, ఆకాంక్షలను సమష్టిగా నెరవేర్చాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని ఆయన నొక్కి చెప్పారు. సభ ప్రతిష్టంభనకు బదులుగా చర్చ మరియు చర్చ యొక్క ప్రాముఖ్యతను స్పీకర్ నొక్కిచెప్పారు, నిరసన పద్ధతులు సభ గౌరవాన్ని నిలబెట్టాలని నొక్కి చెప్పారు. సభా గౌరవం మరియు అలంకారాన్ని కాపాడేందుకు మాత్రమే సభాపతి కఠిన చర్యలు తీసుకుంటారని బిర్లా తెలిపారు. అంతకుముందు, శ్రీ బిర్లా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతూ, మిస్టర్ బిర్లా రెండవసారి తిరిగి ఎన్నిక కావడం ద్వారా బుధవారం చరిత్ర సృష్టించబడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వచ్చే ఐదేళ్లలో బిర్లా మార్గదర్శకత్వం కోసం సభ ఎదురుచూస్తోందని, ఆయన గత విజయాలను కొత్త సభ్యులకు స్ఫూర్తిగా పేర్కొంటూ ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బిర్లా నాయకత్వంలో గత లోక్‌సభ రికార్డు స్థాయిలో 97 శాతం ఉత్పాదకతను సాధించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని మోదీ పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా మిస్టర్ బిర్లాను అభినందించారు, సభ ప్రజల గొంతుకు ప్రాతినిధ్యం వహిస్తుందని ధృవీకరించారు. సభ సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల మద్దతు ఉంటుందని బిర్లాకు హామీ ఇచ్చారు, సహకారం అనేది నమ్మకంపై ఆధారపడి ఉంటుందని, ప్రతిపక్షాల వాణిని వినిపించాలని ఉద్ఘాటించారు. సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేష్ యాదవ్ ప్రతిపక్షాలు తమ ఆందోళనలను వినిపించడానికి పుష్కలంగా అవకాశాలు పొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిష్పాక్షికతను కొనసాగించడంలో స్పీకర్ పాత్రను నొక్కిచెప్పారు మరియు ట్రెజరీ బెంచ్ మరియు ప్రతిపక్ష సభ్యులను గౌరవించారు.

# తెలంగాణ పూర్తిస్థాయి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్..?

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే జరిగితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత వచ్చిన ముగ్గురు గవర్నర్లు తమిళులే అవుతారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఈఎస్ఎల్ నరసింహన్ కొనసాగారు. ఆ తర్వాత బీజేపీ తమిళనాడు అధ్యక్షురాలిగా కొనసాగిన తమిళిసై సౌందర రాజన్ ను తెలంగాణ గవర్నర్ గా కేంద్రం నియమించింది. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో జార[illegible]ండ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ ను కేంద్రం తెలంగాణ ఇన్ చార్జి గవర్నర్ గా నియమించింది. దాదాపు మూడు నెలలుగా సీపీ రాధాకృష్ణన్ ఇన్ చార్జి గవర్నర్ గా కొనసాగుతున్నారు. కేరళ, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ సహా తొమ్మిది రాష్ట్రాల గవర్నర్ల పదవీకాలం మరో మూడు నాలుగు నెలల్లో ముగియనుంది. కర్నాటక, తెలంగాణ గవర్నర్లుగా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, అశ్విన్ కుమార్ చౌబేలను నియమిస్తారనే ప్రచారం కూడా ఓ వైపు సాగుతోంది. హర్యానా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత లేదా అంతకన్నా ముందే గవర్నర్ల నియామకాలు చేపట్టవచ్చని సమాచారం. ఎంపీలుగా అవకాశం దక్కని వారిని ఈ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి సీనియర్ నేతలు సీహెచ్ విద్యాసాగర్ రావు (మహారాష్ట్ర), బండారు దత్తాత్రేయ (హర్యానా), ఎన్ ఇంద్రసేనారెడ్డి (త్రిపుర)లను గవర్నర్లుగా కేంద్రం నియమించింది. విద్యాసాగర్ రావు పదవీకాలం పూర్తి చేసుకుని స్వరాష్ట్రానికి తిరిగి రాగా, మరో ఇద్దరు గవర్నర్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్ ను నియమిస్తే రాధాకృష్ణన్ కే మొదటి ప్రాధాన్యం ఉంటుందని సమాచారం.

# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5% రిజర్వేషన్

హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విద్యాసంస్థల్లో వీరికి 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

# తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమే

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరొక రకంగా చేయడంతో కుంగిపోయిందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు(బుధవారం) తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరామన్నారు. ఇంజనీర్ సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హెచ్చరించారు. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో బీఆర్ఎస్ కోరిందని చెప్పారు. విచారణ కమిటీని రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బొగ్గు గనులను వేలం వేయడమంటే ప్రైవేటీకరణకు దారి తీయడమేనని చెప్పారు. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని కోదండరాం పేర్కొన్నారు.

# ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ల జారీలో జాప్యం

**మొదటి పేజీ తరువాయి**

అవకాశామిచ్చింది. జేఎన్టీయూ, ఉస్మానియా, కాకతీయ వర్సిటీలకు సైతం ఏఐసీటీఈ అనుబంధ గుర్తింపును జారీచేయలేదు. కాగా, గతంలో ప్రకటించిన ఎప్‌సెట్ మూడు విడుతల షెడ్యూల్‌ను సవరించి కొత్త షెడ్యూల్‌ను విడుదల చేశారు.

కన్వీనర్ కోటా ఇంటర్నల్ స్లైడింగ్

ఈ సంవత్సరం ఇంటర్నల్ స్లైడింగ్‌ను కన్వీనర్ కోటాలో చేపట్టనున్నారు. తుది విడుత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఆగస్టు 9, 10తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్‌ను చేపడతారు. మూడు విడుతల కౌన్సెలింగ్‌లో ఒక కాలేజీలో సీట్లు పొందిన విద్యార్థి అదే కాలేజీలో మరో బ్రాంచీలో సీటు ఖాళీగా ఉంటే ఇంటర్నల్ స్లైడింగ్ విధానంలో ఆయా సీటును ఎంపికచేసుకోవచ్చు. ఈ విధానంలో బ్రాంచి మారిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించేది కాదు. కానిప్పుడు ఈ ఇంటర్నల్ స్లైడింగ్‌ను కన్వీనర్ కోటాలోనే చేపట్టనుండటంతో ఆయా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుతుంది.

సెంట్రలైజ్డ్ స్లైడింగ్ షెడ్యూల్

ఆగస్టు 21, 22 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్ వెబ్ ఆప్షన్లు.
ఆగస్టు 22 వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్.
26న సీట్ల కేటాయింపు.
ఆగస్టు 27, 28 తేదీల్లో అలాట్‌మెంట్ ఆర్డర్ డౌన్‌లోడింగ్, సీటు వచ్చిన బ్రాంచిలో రిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది.
ఆగస్టు 28న స్పాట్‌అడ్మిషన్ల మార్గదర్శకాలను విడుదల చేస్తారు.

# ఎమ్మెల్యేలు పార్టీ వీడుతున్న నేపథ్యంలో కేసీఆర్ అలర్ట్

**మొదటి పేజీ తరువాయి**

బుధవారం మరి కొంత మంది ఎమ్మెల్యేలతో గులాబీ బాస్ సమావేశమయ్యారు. సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యేలతో కేసీఆర్ చర్చించారు. ఈ సమావేశం అనంతరం బయటకు వచ్చిన మల్లారెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఈ మీటింగ్ లో చాలా అంశాలపై మాట్లాడుకున్నామని, అవన్నీ సీక్రేట్ అన్నారు. అవన్నీ తర్వాత చెప్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ ను దెబ్బకొట్టేందుకు కాంగ్రెస్ పక్కాగా ప్రణాళికలు రచిస్తోందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఎలాంటి సీక్రేట్స్ డిస్కషన్ చేస్తున్నారనేది ఆసక్తిగా మారింది. పార్టీ మారే వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించిన కేసీఆర్.. ఎవరూ తొందరపడవద్దని త్వరలోనే పరిస్థితులు మళ్లీ మనకు అనుకూలంగా మారుతాయని బుజ్జగిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మల్లారెడ్డి ప్రస్తావించిన సీక్రెట్ ఏంటి అనేది ఉత్కంఠగా మారింది.

# లోన్ యాప్..డేంజర్ బెల్

**మొదటి పేజీ తరువాయి**



గడువుందని బాధితులు చెబుతున్నా వినకుండా వరుసగా ఫోన్లు చేస్తున్నారు. బాధితుల కాంటాక్ట్ లిస్టో యువతులు, మహిళల పేర్లు పరిశీలిస్తు న్నారు. వాట్సాప్ డీపీలో ఫొటో ఉంటే సేకరించి నగ్నంగా మార్ఫింగ్ చేసి ఆ యువతులు, మహిళల సెల్ ఫోన్లకు పంపుతున్నారు. ఫేస్బుక్ ఖాతాలలో పోస్ట్ చేస్తామంటూ బెదిరిస్తున్నారు. ఒక్కసారిగా యాప్ నిర్వాహకులు విరుచుకుపడు తుండడంతో ఆ యువకులు, మహిళలు దిగ్భ్రాం తికి గురవుతున్నారు. రుణం తీసుకున్నవారికి వెంటనే చెల్లింమని చెప్పాలని ఒత్తిడి తెస్తున్నారు.

నకిలీ యాప్లు

లోతుగా చేసిన అధ్యయనంలో భారత్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న అధిక శాతం లోన్ యాప్లు చైనాకి చెంది నవిగా గుర్తించారు. ఇవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను బేఖాతరు చేస్తున్నాయి. కొన్ని యాప్లు భారతదేశానికి చెందిన మైక్రోఫైనాన్స్ యాప్ అయిన ఫ్లిప్కాష్ వంటి యాప్లకు నకిలీలుగా తేలింది. వాటిని ఇటీవల గూగుల్ సంస్థ ప్లే స్టోర్ నుంచి తొలగించింది. మన దేశంలో ఫిన్టెక్ కంపెనీలు పనిచేయాలంటే తప్ప నిసరిగా నాన్బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలతో భాగ స్వామ్యం కలిగి ఉండాలి. సంబంధిత యాప్స్ ఆ మేరకు కొన్ని ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని మన దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 451ఏ ప్రకారం ఏదైనా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ తగిన రిజిస్ట్రేషన్ అనం తరమే నిబంధనల మేరకు పనిచేయడానికి అనుమతి ఉంటుంది. ఆర్బీఐ చట్టానికి లోబడి రిజిస్టర్ కాని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలకు చట్టబద్ధత ఉండదు. వాటికి రుణాలు అందించే అధికారమే లేదు.

# రాష్ట్రంలోని ఆసక్తిరేపుతున్న హుజురాబాద్ రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి**



చెయ్యకపోతే మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ఫిలింనగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరిన పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాద్ ఫిలింనగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని ఆయన కోసం ఎదురు చూశారు. పొన్నం రాకపోతే ఆయన తప్పు ఒప్పుకున్నట్టేనని పేర్కొన్నారు.

**బ్లాక్ బుక్ రాస్తానన్న ఎమ్మెల్యే పాడి**

అయితే ఆలయానికి పొన్నం ప్రభాకర్ రాకపోవటంతో పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ 100 కోట్ల కుంభకోణం చేశాడని నిరూపితమైందని పేర్కొన్నారు. అంతే కాదు తాను పొన్నం ప్రభాకర్ పేరుతో బ్లాక్ బుక్ రాస్తానని సంచలన ప్రకటన చేశారు. ఇక ఈ ప్రకటనతో పాడి కౌశిక్ రెడ్డి బ్లాక్ బుక్ పై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతుంది.

**ఏపీలో లోకేష్ రాసినట్టు తెలంగాణాలో పాడి కౌశిక్ రెడ్డి బ్లాక్ బుక్**

ఏపీలో నారా లోకేష్ రెడ్ బుక్ రాసినట్టు, తెలంగాణాలో పాడి కౌశిక్ రెడ్డి ఇప్పుడు బ్లాక్ బుక్ రాస్తానని చెబుతున్నారని చర్చించుకుంటున్నారు. నిన్నటికి నిన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు చేసిన సవాల్ ను స్వీకరించి చెల్పూర్ ఆలయం వద్ద ఎటువంటి అవినీతి చేయలేదని ప్రమాణం చేయడానికి వెళుతున్న క్రమంలో పోలీసులు ఆయనను అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేశారు.

# ఓరుగల్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అడుగులు

**మొదటి పేజీ తరువాయి**



తర్వాత అతిపెద్ద సిటీ

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత మరో అతి పెద్ద సిటీ వరంగల్ నగరమే. అందుకే ఓరుగల్లును రెండో రాజధానిగా పిలుస్తున్నారు. గ్రేటర్ వరంగల్ విస్తీర్ణం 407.71 స్క్వేర్ కిలోమీటర్లు ఉండగా, 2.54 లక్షల ఇండ్లు, పాత లెక్కల ప్రకారం 10,48,989 మంది జనాభా ఉన్నారు. 183 స్లమ్ ఏరియాలు (92 నోటిఫైడ్, 91 నాన్ నోటిఫైడ్) ఉన్నాయి. సిటీలో రోడ్ల విస్తీర్ణం 1646 కిలోమీటర్లు కాగా, డ్రైనేజీ వ్యవస్థ 1433.02 కిలోమీటర్లు ఉంది. 42 విలీన గ్రామాలున్నాయి. గ్రేటర్ సిటీ పరిధిలో వరంగల్, హనుమకొండ రెండు జిల్లాలు ఉండగా, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాలున్నాయి. అభివృద్ధిలో జీడబ్ల్యూఎంసీకి అనుబంధంగా కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పనిచేస్తోంది.

1996లో రూ.110 కోట్లతో ప్రాజెక్ట్ డీపీఆర్

వరంగల్‌నగరం 1994లో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ అయింది. 1995లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంశం తెరపైకొచ్చింది. అప్పటి కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్‌పై సానుకూలంగా స్పందించారు. 1996లో రూ.110 కోట్ల అంచనా బడ్జెట్‌తో డీపీఆర్ తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించారు. ఆపై ప్రభుత్వం మారడంతో ఎవరూ పట్టించుకోలేదు. మధ్యలో ఈ ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0లో చేర్చుతున్నట్లు వార్తలొచ్చాయి. అయితే అప్పటికే కేసీఆర్ ప్రభుత్వం స్మార్ట్‌సిటీ స్కీంలో రాష్ట్ర వాటాగా సగం నిధులు ఇవ్వకపోవడంతో దానికి సైత్ బ్రేక్ పడ్డట్టైంది.

**మాట ప్రకారం 20 రోజుల్లో సీఎం ఓరుగల్లు టూర్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎలక్షన్ కోడ్ ముగిసిన 20 రోజుల్లోనే ప్రాజెక్ట్‌ను సీరియస్‌గా తీసుకున్నారు. ఏప్రిల్ 24న సీఎం వరంగల్ సభలో మాట్లాడుతూ వరంగల్ నగరం పేరుకే స్మార్ట్ సిటీగా ఉంది కానీ, ఓపెన్ మోరీలు, చెత్తతో అపరిశుభ్రంగా ఉందన్నారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని మాటిచ్చారు. ఆపై మే 7న నిర్వహించిన రెండో దఫా ప్రచారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఆఫీసర్లను ఆదేశించారు. ఎలక్షన్ల తర్వాత జిల్లాకు వచ్చి రోజంతా అధికారులతో సమావేశం నిర్వహించి, తానే అభివృద్ధి విషయంలో జిల్లాను దత్తత తీసుకుంటానని చెప్పారు. అన్నమాట ప్రకారం ఈ నెల 28న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనకు రానున్నారు.

# బస్సు ప్రయాణికుల చిల్లర సమస్యకు "ఆర్టీసీ" చెక్

హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రయాణికులకు ఆర్టీసీ సంస్థ శుభవార్త చెప్పింది. దశాబ్దాలుగా అటు ఉద్యోగులు, ఇటు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందికి త్వరలో చెక్ పెట్టబోతుంది. ఆర్టీసీ ప్రయాణికులకు ఇప్పటి వరకు చిల్లర సమస్య ఉండే కానీ ఇకపై ఆ సమస్యకు చెల్లుచీటి పడునుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు జీరో టికెట్ అమలవుతోంది. దీంతో మహిళా ప్యాసింజర్స్ తాకిడి ఎక్కువైంది. మరోవైపు కండక్టర్లు వారికి టికెట్స్ తీసుకోకపోవడంతో నగదు కొరత ఏర్పడుతుంది. ఈ క్రమంలో పురుష ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల వాళ్లు టికెట్ తీసుకున్న సమయంలో టికెట్‌కు సరిపడ చిల్లర లేక కండక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయంపై గతంలో బస్సుల్లో ఘర్షణలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఈ సమస్యలన్నీటికి చెక్ పెట్టేందుకు టీజీఎస్ఆర్టీసీ సిద్ధమైంది. ఇకపై ఆర్టీసీ బస్సుల్లోనూ యూపీఐ సర్వీసులను ప్రారంభించడానికి సన్నద్ధం అయింది. టికెట్‌కు సరిపోను డబ్బులు ఆన్ లైన్‌లో పేమెంట్ తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. ఫోన్ పే, గూగుల్ పే, డెబిట్, క్రెడిట్ కార్డు స్వైపింగ్ లాంటి డిజిటల్ పేమెంట్స్ సౌకర్యాలను టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో కల్పించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలోని బండ్లగూడ డిపో పరిధిలోని 70 బస్సుల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఈ టికెట్ జారీ యంత్రాలను అందజేసి అమలు తీరును పరిశీలిస్తున్నారు. గత 20 రోజులుగా కండక్టర్లు ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా టికెట్ల జారీ ప్రక్రియ విషయంలో సాధ్యాసాధ్యాలు, యంత్రాల పనితీరు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడంలో లోపాలు లాంటి సమస్యలపై ఆర్టీసీ స్టడీ చేస్తోంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో తదుపరి ప్లాన్ సిద్ధం చేసి నగరవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను ప్రారంభించేందుకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం అవుతుంది. పూర్తి స్టడీ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు ప్రక్రియ ప్రారంభించనున్నారు ఆర్టీసీ అధికారులు.

# సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

**మొదటి పేజీ తరువాయి**

నిర్మాణం, రోడ్ల మరమ్మత్తులు, కాకతీయ మెడికల్ కాలేజీలో రోడ్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జూడాల సమ్మెకు చేపట్టారు. వెంటనే రంగంలోకి దిగిన ప్రభుత్వం జూడాలతో చర్చలు జరిపింది. తమ డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ జూడాలు సమ్మె విరమించారు. ఉస్మానియా ఆసుపత్రిలో మాత్రం జూడాలు సమ్మె కంటిన్యూ చేశారు. దీంతో ప్రభుత్వం మరోసారి ఉస్మానియా జూడాలతో ఇవాళ చర్చలు జరిపింది. ఈ చర్చలు సఫలీకృతం కావడంతో ఉస్మానియాలోనూ జూడాలు సమ్మెను విరమించారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం**

**హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 26 (తీన్మార్ న్యూస్): కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం చేసింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్ రెడ్డి పిటిషన్పై బుధవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతుందో చెప్పాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

# కేసీఆర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడింది

**మొదటి పేజీ తరువాయి**

లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. తెలంగాణ వస్తే బొగ్గు గనులు మనకు ఉంటాయని, గనుల్లో మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భావించామని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన మాటకు భిన్నంగా వ్యవహరించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ రాసిచ్చారని, కేసీఆర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడిందని ఆరోపించారు. అదానీ, అంబానీలు కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నారని, ఈ కుట్రకు కేసీఆర్ సహకరించారన్నారు. సింగరేణి లేకపోతే బొగ్గు ఆధారిత పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బొగ్గు గనులను ప్రైవేట్ కు అమ్మేస్తున్నారని, ఇప్పటికే కోయగూడెం ఇచ్చేశారన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయమని చెప్పిన కిషన్ రెడ్డి ఇటీవల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన కిషన్ రెడ్డి అబద్దాలు చెప్పాడన్నారు. తాజాగా కొత్త బొగ్గు గనుల ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే మోడీ కుట్రలో కిషన్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. కిషన్ రెడ్డి సౌమ్యుడుగా ఇన్ని రోజులు అనుకున్నామని, కానీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడన్నారు. గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన బొగ్గు గనుల లీజు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించినందుకు కిషన్ రెడ్డి సిగ్గుపడాలని, సింగరేణిని కాపాడాల్సిన బాధ్యత సీపీఐ పైన ఉందన్నారు. ఈ క్రమంలోనే జులై 5న బంద్ నిర్వహిస్తున్నామని, 15 రోజుల పాటు నిరాహార దీక్షలు.. కలెక్టరేట్ లను ముట్టడిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వేలం విషయంలో ధైర్యంగా ఉండాలని, ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురువనున్న వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

జలమయమవుతున్నాయి. తాజాగా వాతావరణ శాఖ హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం నాడు ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శుక్రవారం రోజు అదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారంనాడు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో కూడిన తేలికపాటి, మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ఒకటి మధ్య గుజరాత్ ప్రాంతాలలో కేంద్రీకృతమైన అవర్తనం నుంచి మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ మీదుగా తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో విస్తరించి ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు,అవర్తనం పశ్చిమ మధ్య దానిని ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం వద్ద సగటు సముద్ర మట్టానికి 1.5 నుంచి 5.8 కి.మీ. మధ్య కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో రానున్న రెండు మూడు రోజులపాటు హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గురువారంనాడు హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా సాయంత్రం నుంచి వాతావరణం చల్లగామారిపోయింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# తెరపైకి సూపర్ రిచ్ ట్యాక్స్

దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సంపన్నులపై ప్రత్యేక పన్ను విధించాలనే డిమాండ్ భారత్‌లో పెరుగుతోంది. ధనిక వర్గంపై అదనపు పన్ను లేదా సూపర్ రిచ్ టాక్స్ విధించడాన్ని ఎక్కువ మంది భారతీయులు సమర్థిస్తున్నారని ఓ సర్వే వెల్లడించింది.'ఎర్త్4ఆల్', 'గ్లోబల్ కామన్స్ అలయన్స్' సంస్థలు కలిసి నిర్వహించిన సర్వే ప్రకారం... దేశంలోని ఆదాయ అసమానతలు, ఆర్థిక అసమానతలుతొలగించడానికి కోటీశ్వరులపై సంపద పన్ను విధించడం సబబేనని 74 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. అంటే, ప్రతి నలుగురిలో ముగ్గురు భారతీయులు సూపర్ రిచ్ పన్ను విధించడాన్ని సమర్థిస్తున్నారు. జీ20 దేశాల్లో ఇలాంటి వారి వాటా 68 శాతం.జీ20 (ఉ20) కూటమి సమావేశాలకు ఈ ఏడాది బ్రెజిల్ అతిథ్యం ఇస్తోంది. వచ్చే నెలలో, ఆ దేశంలో జీ20 దేశాల ఆర్థిక మంత్రులు సమావేశం అవుతున్నారు. అత్యంత ధనవంతులపై వెల్త్ టాక్స్ విధించే అంశం కూడా ఈ సమావేశం అజెండాలో ఉంది. సంపద పన్నుపై జీ20 ఆర్థిక మంత్రుల నుంచి ఉమ్మడి ప్రకటన వెలువడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, వెల్త్ టాక్స్ విధింపు ప్రతిపాదనపై భారత్ సహా అన్ని జీ20 సభ్య దేశాల్లో సర్వే చేశారు, మొత్తం 22 వేల మంది పౌరులను ప్రశ్నలు అడిగారు. ఆ సర్వే వెల్లడించిన ప్రకారం... జీ20 సభ్య దేశాల్లోని 68 శాతం మంది ప్రజలు సూపర్ రిచ్ టాక్స్ ప్రతిపాదనకు మద్దతిస్తున్నారు. మన దేశంలో ఈ నంబర్ ఏకంగా 74 శాతంగా ఉండడం విశేషం.సర్వే ఫలితాల ప్రకారం... ఆకలి, ధనికులు-పేదల మధ్య అంతరం, పర్యావరణ పరిరక్షణ వంటి సమస్యలపై భారతీయ ప్రజలు గళం విప్పారు. పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ కోసం వచ్చే పదేళ్లలో అన్ని ఆర్థిక రంగాల్లో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని 68 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఎక్కువ కాలుష్యం వెలువరిస్తున్న వారి నుంచి ఎక్కువ పన్నులు వసూలు చేయాలని సూచించారు. సార్వత్రిక ప్రాథమిక ఆదాయ వ్యవస్థ ఉండాలని 71 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించే విధానాలు ఉండాలని 74 శాతం మంది చెప్పారు. పని-వ్యక్తిగత జీవితం మధ్య సమతౌల్యం చాలా ముఖ్యమని 76 శాతం మంది ఇండియన్స్ భావిస్తున్నారుభారతదేశంలోనే కాదు, అన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఆర్థిక అసమానతలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. ముఖ్యంగా, కొవిడ్ తర్వాత ఈ అంతరాలు అధికమయ్యాయి, దానిని తగ్గించే ప్రయత్నాలపైనా చర్చలు పెరిగాయి. సూపర్ రిచ్ టాక్స్ విధించాలన్న అభిప్రాయాలు చాలా దేశాల్లో వినిపిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలోనూ ఈ డిమాండ్ ఊపందుకుంది. సంపద పన్నుపై 2013 నుంచి చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక మందగమనాన్ని బట్టి, పరిస్థితి ఖచ్చితంగా మారిపోయింది. కేవలం పన్నులు వసూలు చేయడం కంటే పెట్టుబడులను పెంచడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను పెంచడం ఈ సమయంలో అవసరం. ఈ విషయంలో, పెట్టుబడులను ప్రోత్సహించడానికి మరియు ఉపాధిని కల్పించడానికి కార్పొరేట్ పన్ను రేట్లు చారిత్రాత్మకంగా కనిష్ట స్థాయికి తగ్గించబడ్డాయి. ఇప్పుడు, తార్కిక తదుపరి దశ వ్యక్తులకు కూడా పన్ను రేటును తగ్గించడం.సాధారణంగా, తక్కువ ప్రభావవంతమైన పన్ను రేటు అంటే అధిక పునర్వినియోగపరచదగిన ఆదాయం, ఇది వస్తువులు మరియు సేవలకు దేశీయ డిమాండ్‌ను పెంచుతుంది. అటువంటి చర్య క్రింది మార్గాల్లో ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది -ఎక్కువ పునర్వినియోగపరచదగిన ఆదాయం వినియోగదారు డ్యూరబుల్స్, కొత్త వాహనాలు లేదా తరచుగా విహారయాత్రల కోసం విచక్షణతో ఖర్చు చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఇటువంటి కార్యకలాపాలు పెరగడం వల్ల పరిశ్రమలోని వివిధ రంగాలలో డిమాండ్ పెరిగింది.ఇది చిన్న మరియు మధ్యతరహా సంస్థలకు నగదు ప్రవాహ సవాళ్లను సులభతరం చేస్తుంది, ప్రస్తుతం ఇవి ఏకైక యాజమాన్యం లేదా భాగస్వామ్యం అయినందున, వ్యక్తిగత రేట్ల వద్ద పన్ను విధించబడతాయి మరియు ఇటీవలి కార్పొరేట్ రేటు పన్ను తగ్గింపు ద్వారా అనుకూలంగా ప్రభావితం కావు.అధిక పునర్వినియోగపరచదగిన ఆదాయం రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిని కూడా పెంచుతుంది, ఎందుకంటే సాధారణంగా అధిక ఆదాయ సమూహం స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టే ధోరణిని కలిగి ఉంటుంది. లగ్జరీ విభాగానికి తక్కువ డిమాండ్ ఉన్న రియల్ ఎస్టేట్ రంగం తక్షణ లబ్ధిదారుగా ఉంటుంది. ఉపాధి కల్పించడంలో మరియు సిమెంట్, మార్బుల్స్, పెయింట్స్ మొదలైన వివిధ రంగాలకు పరోక్షంగా ప్రయోజనం చేకూర్చడంలో దాని ప్రాముఖ్యత కారణంగా ఇది ఒక క్లిష్టమైన రంగంగా పరిగణించబడుతుంది. అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ రంగం బహుళ పరిశ్రమలపై డొమినో ప్రభావాన్ని ప్రేరేపిస్తుంది.సూపర్ రిచ్ తరచుగా విశ్రాంతి కోసం ఖర్చు చేయడం వల్ల పర్యాటక రంగం కూడా పునరుద్ధరణను చూడవచ్చు.ప్రస్తుతం ఉ20కి అధ్యక్షత వహిస్తున్న బ్రెజిల్ దేశం, సూపర్ రిచ్ ట్యాక్స్‌పై ఎక్కువ గళం విప్పుతోంది. జులై నెలలో జరిగే జీ20 దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో సూపర్ రిచ్ ట్యాక్స్‌పై సంయుక్త ప్రకటన తీసుకురావడానికి ఆ దేశం ప్రయత్నాలు చేస్తోంది.

# ప్రాచీన సమాజంలోని లోపాలను తొలగించిన బ్రిటీష్

బ్రిటిషు పాలన భారత ఉపఖండంలో స్థూలంగా 1858 నుంచి 1947 వరకూ సాగినది. వీరి పరిపాలన కాలంలో భారతదేశంను దోచుకొని పోయారని కొందరు. అనుకుంటారు. కొంత డబ్బు దోచుకపోయిన మాట నిజమే. అయినను మన దేశానికి సైన్సు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి పోయారు. సమాజంలోని లోపాలను తొలగించి ప్రజలకు ఎంతో మేలు చేశారు. అందుకు వారిని మనం అభినందించక తప్పదు.

ఇప్పుడు మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నాము.ఇప్పటి సమాజాన్ని బట్టి, సౌకర్యాలను ఉపయోగించుకుని జీవించవలసి ఉంటుంది. ప్రజలందరూ సైన్సు ఫలితాలను అనుభవిస్తూ జీవిస్తున్నారు.అదే భావజాలంతో ఉండాలి కానీ ఆధునిక సమాజంలో సైన్సు ఫలితాలను అనుభవిస్తూ, ఆశిస్తూ, నివసిస్తూ ప్రజలు వేల ఏళ్ల నాటి భావజాలంలోనే ఉండిపోయారు. ఇది కరెక్ట్ కాదు. మనకు ఇప్పుడు ఆధారం. సైన్సు ప్రకారం మనం జీవించవలసి ఉంటుంది. సైన్స్ ను నమ్మవలసి ఉంటుంది. ప్రాచీన సమాజం అంటే బ్రిటిష్ వారు రాకముందటి సమాజం అన్నమాట. బ్రిటిష్ వారు రాకముందు సమాజంలో ఎన్నో ప్రమాదకరమైన, భయంకరమైన, అమానుషమైన దురాచారాలు ఉండేవి. వీటితో ప్రజలు ఎన్నో ఇక్కట్లు, ఎన్నో బాధలు అనుభవించారు. సతీసహగమనము, బాల్యవివాహాలు, నూతన వధువు మూడు రాత్రులు బ్రాహ్మణుని తో ఉండడము, ఆస్తి హక్కు లేకుండుట, దళితులకు అన్ని కులా ల స్త్రీలకు చదువు నిషేధం లాంటి ప్రపంచంలో ఎక్కడా లేని, వింతైన దురాచారాలు మన ప్రాచీన సమాజంలో ఉండేవి. వీటన్నింటినీ బ్రిటిష్ వారు కొన్ని చట్టాలతో నిర్మూలించగలిగారు.

ప్రాచీన సమాజ ధర్మము అంటే ఏమిటి? ప్రాచీన సమాజ ధర్మంలోని లక్షణాలు ఏమిటి? ప్రాచీన సమాజ ధర్మం ప్రజలకు మంచిదా?చెడుదా? ప్రాచీన సమాజ ధర్మాన్ని, అందులోని లక్షణాలను ఇప్పుడు మనం పాటిద్దామంటే మన సమాజానికి పనికి వస్తాయా? మనం పాటించడం సాధ్యమవుతుందా?

ప్రాచీన సమాజ ధర్మాన్ని రక్షించాలని స్వాములు, సన్యాసులు, పీఠాధిపతులు, కొందరు ప్రజానాయకులు, ప్రజలు ప్రకటనలు ఇస్తుంటారు. అంతేకాని అసలు ప్రాచీన సమాజ ధర్మం అంటే ఇదీ అని చెప్పరు. మరి సామాన్యులకు ప్రాచీన సమాజ ధర్మం అంటే ఏమిటో ఏం తెలుస్తుంది? ఇప్పటికీ ప్రాచీన సమాజ ధర్మం అంటే ఏమిటో ఎవరూ చెప్పలేకపోతున్నారు.

ప్రాచీన సమాజ ధర్మం అంటే బ్రిటిష్ వారి కన్నా ముందు తీసుకుంటే సరిపోతుంది. వేల సంవత్సరాల నుంచి మన మహారాజులు,

ఏబది ఆరు(56) దేశాలను భరత ఖండంలో పరిపాలిస్తూ, ప్రాచీన సమాజ ధర్మాన్ని సమాజంలో ఆచరిస్తూ కాపాడుకుంటూ వచ్చారు. తర్వాత కాలంలో ముస్లిం సుల్తానులు రాజ్యాలను చేజిక్కించుకున్నా, వారికి సామంతులుగా మన మహారాజులు, తమ ఏలుబడిలో ప్రాచీన సమాజ ధర్మాన్ని కాపాడుతూ వచ్చారు. ముస్లిం సుల్తానులు మన ధర్మంలో జోక్యం చేసుకోలేదు. కాని వారి తర్వాత వచ్చిన బ్రిటిష్ వారి వల్లనే ప్రాచీన సమాజ ధర్మంలోని చాలా అమానుషమైన ఆచారాలను తొలగించి ఎన్నో చట్టాలు చేశారు. మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలించనట్లయితే మన భారతదేశం పూర్తిగా మూఢత్వంలో, మూర?త్వంలో మునిగి ప్రజలు ఎన్నో బాధలు పడేవారు. ఇప్పుడు మనం అత్యంత ప్రమాదకర సమాజంలో ఉండేవాళ్లము. మన ఆడబిడ్డలు ఎందరో సతీ సహగమనానికి, బాల్యవివాహాలకు బలి అయ్యేవారు. మహారాజులు ప్రాచీన సమాజ ధర్మం ప్రకారం పరిపాలిస్తున్న కాలంలో శూద్రులకు ఆస్తి హక్కు లేదు. భూమి అంతా రాజుదే. పృధ్వీపతి. వారి అభిమానం పొందిన బ్రాహ్మణులకు అగ్రహారం పేరుతో దానం చేసి హక్కు కల్పించేవారు. దేవాలయాల నిర్వహణకు భూమిని రాసిచ్చేవారు. శూద్రులైన రైతులు కౌలుదారులు మాత్రమే. వారికి భూమిపై హక్కు లేదు. పండించిన పంటలో నాలుగోవంతు నుంచి సగం వరకూ కౌలు వసూలు చేసేవారు.

కానీ, 1795లో బ్రిటిష్ ప్రభుత్వం శూద్రులకు ఆస్తిహక్కు కల్పిస్తూ చట్టం చేసింది. దున్నేవాడిదే భూమి అని కమ్యూనిస్టులు ఇప్పుడు అంటున్నారు కాని, ఆ పని బ్రిటిష్‌వారు అప్పుడే చేశారనేది చారిత్రక సత్యం. మన సమాజంలో బ్రిటిష్ వారు తెచ్చిన గొప్ప మార్పు అది.


ఎంతో గొప్పది అనుకుంటున్న మన ప్రాచీన సమాజ ధర్మంలో ఆడశిశువు పుట్టగానే తీసుకెళ్లి గంగలో పడేసే ఆచారం ఉండేది. గంగ అంటే నది, చెరువు, సముద్రం ఏదైనా కావచ్చు. దుర్మార్గమైన, అమానుషమైన ఈ దుష్ట సంప్రదాయము ఆడవాళ్లకు శాపంగా పరిణమించింది.

ప్రాచీన సమాజ ధర్మం ప్రకారం ఆడపిల్లకు ఎనిమిదేళ్లు రాగానే పెళ్లి చేసేయ్యాలి-

"అష్టవర్షాద్భవేత్కన్యా". రజస్వలానంతర వివాహం మహాపాపం. అలా చేస్తే రౌరవాది నరకాలకు పోతారు. అప్పటికే ఒకరో, ఇద్దరో ఆడపిల్లలున్న గృహస్థు ఏం చేస్తాడూ? మళ్లీ ఆడపిల్ల పుడితే, ఎనిమిదేళ్లు రాగానే పెళ్లి చేయలేనేమో అనే భయంతో ఆ శిశువును ప్రాచీన సమాజ ధర్మం ప్రకారం గంగార్పణం చేసేవాడు. ప్రాచీన సమాజ ధర్మ పరిరక్షకులైన గృహస్థులు. ప్రాచీన సమాజ ధర్మ ప్రకారం భర్త చనిపోతే భార్యను కాల్చడము పూడ్చిపెట్టడం జరుగుతుండేది. దీనిని సతీసహగమన దురాచారం అనేవారు. దీనిని ఆంగ్లేయులు ఒక చట్టం ద్వారా నిర్మూలించగలిగారు.

## బ్రిటీషువారు మన ఇండియాలో చేసిన చట్టాలు

1. శిశు హత్యా నిషేదం1804.
2. సతీ సహగమన నిషేదం1829.
3. ఆంగ్ల విద్యా పద్ధతి 1835.
4. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు 1833.



5. నరబలి వ్యతిరేక చట్టాలు 1837..52
6. ఠగ్గులను అణచివేయడం 1830..37ఓ
7. బానిసత్వ నిర్మూలన 1833..43.
8. అన్య మతస్థులకు ఆస్థి హక్కు 1856.
9. హిందూ వివాహ వయస్సు చట్టం.1891,
10. బాల్య వివాహాలు నిషేద చట్టం 1929.
11. హిందూ స్త్రీ ఆస్థిహక్కు చట్టం 1837.
12. శూద్రులకు (SC,ST,BC ,రెడ్డి,కమ్మ,కాపు,వెలమలకు ఆస్తిహక్కుచట్టం1875.
13. ఆడశిశువులను గంగలో పడేసే ఆచార నిషేధ చట్టం 1804.
14. నిమ్నకులాలతో సహా అందరికి విద్యాహక్కు చట్టం 1813.

మనుధర్మం ప్రకారం శూద్రులకు చదువు నిషేధం (రెడ్డి, కమ్మ, కాపు, వెలమలు కూడా శూద్రులే)

## 1813 లో బానిస నిషేధ చట్టం!..

(1813 కు ముందు బ్రాహ్మణ చట్టం అయిన మనుధర్మ శాస్త్ర ప్రకారం SC,ST,BC, రెడ్డి, కమ్మ, కాపు, వెలమలందరు బ్రాహ్మణుడికి బానిసలే)

- 1817 లో నేరస్థుల పట్ల వివక్ష లేకుండా ఒకే రకం నేరానికి, ఒకే రకం సమానశిక్ష చట్టం! అంతకుముందు బ్రాహ్మణులు ఎలాంటి తప్పు చేసినా శిక్షలేదు.
- 1819లో శూద్రు వధువు బ్రాహ్మణుడితో మొదటి మూడు రాత్రులు గడిపే ఆచార నిషేధ చట్టం!
- 1829 లో సతీసహగమన నిషేధ చట్టం!

(1829 కంటే ముందు భర్త చనిపోతే భర్త తో పాటే భార్యను కూడా సజీవంగా సమాధి చేసేవారు)

- 1829 లో దేవదాసి నిషేధ చట్టం!

(శూద్రుల అందమైన ఆడ పిల్లలను దేవునికి ఇచ్చి పెళ్లి చేసే వారు, వారితో ఊర్లోఉన్న బ్రాహ్మణులు, క్షత్రియ, వైశ్యలు కామవాంఛ తీర్చుకునేవారు)

- 1830 లో నరబలి నిషేధ చట్టం.!

(కేవలం శూద్రులను మాత్రమే నరబలి ఇచ్చేవారు)

- 1831 లో ప్రభుత్వ ఆఫీసుల్లో కుల-మత వివక్షత రద్దు చట్టం!
- 1835 లో శూద్రులు ఆసనం, కుర్చీలమీద కూర్చునే హక్కు చట్టం!
- 1856 లో విధవ పునర్వివాహ చట్టం.
- 1863 లో చచరక్‌బిపూజ శూద్రులను పెద్ద భవనాల పునాదులలో బలిగా ఇవ్వడం ఆచారం నిషేధ చట్టం.!

1929 లో బాల్యవివాహ నిషేధ చట్టం.! మనుస్మృతి ప్రకారం బ్రాహ్మణులు పెట్టిన ఇలాంటి నీచపు చట్టాలెన్నింటినో! రద్దుచేశారు. బ్రిటిష్ వారు.

బ్రిటిష్ వారు చేసిన సంస్కరణలు..

- 1795 లో శూద్రులకు ఆస్తిహక్కు చట్టం.!
- 1804 లో ఆడశిశువులను గంగలో పడేసే ఆచార నిషేధ చట్టం.!
- 1813 లో నిమ్న కులాలతో సహా అందికి విద్యాహక్కు చట్టం.!
- 1813 లో బానిస నిషేధ చట్టం.!
- 1817 లో నేరస్థల పట్ల వివక్ష లేకుండా నేరస్థులందరికీ ఒకే రకం నేరానికి ఒకేరకం సమాన శిక్ష చట్టం.!
- 1819 లో శూద్రుల వధువు బ్రాహ్మణినితో మొదటి మూడు రాత్రులు గడిపే ఆచార నిషేధ చట్టం.!
-1829 లో సతీసహగమన నిషేధ చట్టం.!
- 1829 లో దేవదాసి నిషేధ చట్టం.!
- 1830 లో నరబలి నిషేధ చట్టం.!
- 1831 లో ప్రభుత్వ ఆఫీసుల్లో కల మత వివక్షత రద్దు చట్టం.!
- 1835 లో శూద్రులు ఆసనం మీద కూర్చునే హక్కు చట్టం.!
- 1856 లో విధవ పునర్వివాహ చట్టం.!
- 1863 లో చరక్‌బిపూజ (శూద్రులను పెద్ద భవనాల పునాదులలో బలిగా తొక్కడం) ఆచారం నిషేధ చట్టం.!
- 1929 లో బాల్యవివాహ నిషేధ చట్టం.!

ప్రాచీన సమాజ ధర్మంలో శూద్రులు విద్య నేర్వకూడదు. వారికి విద్యాహక్కు లేదు. గురుకులాలలో మహారాజుల పిల్లలకు, అగ్రకుల బాలురకు మాత్రమే ప్రవేశం. గొడ్లు కాచుకొనే శూద్రుల పిల్లలు పొరపాటున గురుకులం వైపు వెళ్లినప్పుడు, గురుదేవులు చెప్పే పాఠం విన్నాడని అనుమానం వస్తే, తీవ్రమైన శిక్షలు ఉండేవి. శూద్రులు బ్రహ్మదేవుడి కాళ్లనుంచి పుట్టినవారు కనుక, అగ్రకులాల వారి కాళ్లకు మొక్కుతూ, బానిసలుగా పడివుండాలి. మన ప్రాచీన సమాజ ధర్మంలో ఇలాంటి అంతరం కలిగి ఉండడం అమానుషం కాదా?

బ్రిటిష్ ప్రభుత్వం. 1804లో ఆడ శిశువులను గంగార్పణం చేయడాన్ని నిషేధిస్తూ చట్టం చేసింది.

దీనివల్ల ఆడ శిశువులు ఎందరో రక్షింపబడ్డారు. దీనికి బ్రిటిష్ వారికి ధన్యవాదాలు చెప్పుకోవాలి.

"అందరికీ విద్య" అందించాలని గొప్ప లక్ష్యంతో బ్రిటిష్ వారు1813లో శూద్రులు కూడా చదువుకోవచ్చు అని చట్టం చేశారు. క్రైస్తవ మిషనరీ వాళ్లొచ్చి ఇక్కడ స్కూళ్లుపెట్టి ఇంగ్లీషు చదువులు మొదలుపెట్టారు.

అదే మన మహారాజులు శూద్రులను చదువుకోనివ్వకుండా చేసి వేల సంవత్సరాలు చప్పన్నారు దేశాలను నియంతృత్వంతో పరిపాలించారు.

ప్రాచీన సమాజ ధర్మం ప్రకారం నేరస్థులకు కులాలవారీగా శిక్షలు విధించే చట్టం ఉండేది. మహారాజులు ఒకే నేరానికి అగ్రకులాల వారికి ఒక రకం శిక్ష, శూద్రులకు వేరే కఠిన శిక్షలు విధించేవారు. ఒకే నేరం చేసిన వారికి కులం ప్రకారం ఇలా శిక్షలు విధించడం ఏమిటి 'నాన్సెన్స్' అని నేరస్థులకు శిక్షలు విధించేటప్పుడు వివక్ష చూపరాదంటూ 1817లో చట్టం చేసింది.


ప్రాచీన సమాజ ధర్మం ప్రకారం, భార్య చనిపోతే భర్త ఏడాది తిరిగేలోగా మరొక స్త్రీని పెళ్లి చేసుకోవచ్చు. కాని భర్త చనిపోయిన స్త్రీ మాత్రం మరొక పురుషుడిని వివాహం చేసుకోకూడదు. పైగా, ఈ వితంతువు వయసుతో కలిగిన కోరికలకు తట్టుకోలేక పర పురుషుడితో అక్రమ సంబంధం పెట్టుకునే అవకాశం ఉంది. ఇది ఘోరమైన పాపం. స్త్రీలను ఇటువంటి పాపకూపంలో పడకుండా రక్షించడానికి ధర్మపరిరక్షకులు సతీసహగమనం అనే దుర్మార్గమైన, అమానుషమైన కార్యం కనిపెట్టారు. బతికున్న స్త్రీని మంటల్లో పడవేసి హత్య చెయ్యడం ఏమిటి? అని బ్రిటిష్ ప్రభుత్వం 1829లో సతీసహగమన నిషేధ చట్టం చేసింది.

అసలు మా ప్రాచీన సమాజ ధర్మంలో వేలు పెట్టడానికి మీకేమి హక్కు ఉందండీ? అంటూ ఆనాటి ధర్మదీక్షాపరులైన కొందరు లండన్ కోర్టుకు వెళ్లి, ఈ క్రూరమైన చట్టం రద్దు చేయమని వ్యాజ్యం వేశారు. కాని అక్కడి జడ్జీలు మన ప్రాచీన సమాజ ధర్మంలోని దుష్ట సంప్రదాయాన్ని దుర్మార్గమైన చర్యను పరిశీలించి "సతీసహగమనం శిక్షార్హమైన నేరం" అని తీర్పు ఇచ్చారు.

ఆనాటి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగం చేసే ఉద్యోగులకు కులం ఆధారంగా దూరదూరంగా సీట్లు కేటాయించేవారేమో? మనకైతే స్కూళ్లల్లో దళితుల పిల్లలను వేరుగా కూర్చోబెట్టడం తెలుసు. ప్రభుత్వ కార్యాలయాల్లో కుల మత వివక్ష ఉండరాదని 1831లో బ్రిటిష్ ప్రభుత్వం చట్టం చేసింది. వాళ్లు ఆధునిక భావాలు కలవారు కాబట్టి కుల మత వివక్ష కూడదంటూ పరిపాలన సాగించారు.

కాని ఇప్పుడు దేశంలో డెమోక్రసీలో ఓటర్లను కుల, మత ప్రాతిపదికన విడదీయకుండా ఎలా కుదురుతుంది? కులాలను, మతాలను కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రభుత్వానికి ఉంటుంది కదా, అందుకేగా కులాలవారీ కార్పొరేషన్లు, కులాలకు బిల్డింగులు కట్టించి ఇస్తున్నది ప్రభుత్వం. ప్రాచీన సమాజ ధర్మం పునాదులు ఉన్నది కులాలలోనే కదా? కులాలు మాయమైపోతే ప్రాచీన సమాజ ధర్మ సౌధం కూలిపోదా?

మన ప్రాచీన సమాజ ధర్మంలో మహారాజులు, చక్రవర్తుల సుపరిపాలన కాలంలో శూద్రులు ఆసనాలపై కూర్చోరాదు. ఎక్కడైనా సరే నేలమీద కూర్చోవాల్సిందే. అగ్రకులాల వారికే ఆసనాలు. కానీ, శూద్రులు కూడా కుర్చీలలో కూర్చోవచ్చు అంటూ, 1835లో వారికి ఆ హక్కు ఇస్తూ బ్రిటిష్ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రాచీన సమాజ ధర్మంలో ముఖ్యమైనది ఆడపిల్లకు ఎనిమిదో ఏట పెళ్లి చెయ్యడం. ఆడపిల్లల పాలిట పీడగా తయారయిన ఈ ప్రాచీన సమాజ ధర్మం అన్యాయమని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం 1929లో బాల్యవివాహ నిషేధ చట్టం తెచ్చింది. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ముందు చదువు, తర్వాత ఉద్యోగం, కెరీర్ ఆ తర్వాతే పెళ్లి అంటూ పాతికేళ్ళు వచ్చినా తర్వాత పెళ్ళిళ్లు అంటూ వారి కాళ్ళపై వారు నిలబడి వారి హక్కులను సాధించుకుం టున్నారు. ఆకాశంలో సగం అంటున్నారు. అన్ని రకాల ఉద్యోగాలు చేస్తామంటూ, చట్టసభల్లో సగంసీట్లు ఇస్తారా, చస్తారా? అంటూ గట్టిగా నిలదీసి అడుగు తున్నారు. ఇదంతా దేనివల్ల? బ్రిటిష్ వారు మన ప్రాచీన సమాజ ధర్మం లోని లోపాలను తొలగించి గొప్ప మేలు చేశారు.



ఆడియాల శంకర్ అధ్యక్షులు
తెలంగాణ హేతువాద సంఘం

# నూతల మండల కమిటీ ఎన్నిక

**– జూలై 7 మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చెయ్యాలి**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దండు రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో మదనాపురం మండలం కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ హాలు ఆవరణ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్ మరియు అనుబంధ సంఘాల మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కొమ్ము చెన్నకేశవులు జిల్లా అధ్యక్షులు మరియు గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త మాట్లాడుతూ "జూలై 7 నాడు 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగే మాదిగల కవాతును విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కవాతు మాదిగల ఆత్మగౌరవనికి ప్రతీకగా ప్రతి ఒక మాదిగ చూడాలని, లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామ కమిటీల నిర్మాణాలు చేపట్టాలి. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వం గ్రామ గ్రామాన తిరిగి నూతన కమిటీలు నిర్మాణం చేసి, జెండా గద్దెలు నిర్మాణం చేసి మాదిగలను ఏకం చేసి మాదిగల కవాతుకు సన్నహద్ధం చేయాలని తెలిపారు. తదనంతరం మదనాపురం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కన్వీనర్ గా ఎనుముల వెంకటేశ్వర్లు మాదిగ, మండల కో కన్వీనర్లు ఎం.సంతోష్ మాదిగ, అక్షయ మాదిగ, గోదాం మహేష్ మాదిగ, కొమ్ము శివకుమార్ మాదిగ, సాయి కుమార్ మాదిగ, శివ రామ్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజ్జకొల్లు రాములు, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నకేశవులు, మాదిగ మహేష్ మాదిగ, శ్రీనివాసులు మాదిగ, రాములు మాదిగ, మహేందర్ మాదిగ, వరుణ్ మాదిగ, రాజు మాదిగ, దీపక్ మాదిగ, వినోద్ కుమార్ మాదిగ, కొమ్ము శివ కుమార్ మాదిగ, మండల దండోరా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల,కళాశాల హాస్టల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ప్రభుత్వ నిబంధనల మేరకు వసతులు కల్పించాలి**
**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**






ములుగు జిల్లా, జూన్ 26 (తీన్మార్ న్యూస్): బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు మండలం జాకరంలోని సాంఘిక సంక్షేమ గురుకుల, పాఠశాల, కళాశాల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్ ను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ హస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు. పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందిం చారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజనం, అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. హాస్టల్ లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి సరదాగా కలెక్టర్ ముచ్చటించారు. విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ జూనియర్ లెక్చరర్ రాంరెడ్డి, అసిస్టెంట్ కేర్ టేకర్ మహేష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలంపాట ఆపాలి

**– బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కి అప్పగించాలి**

**– సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్**




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): బొగ్గు గనుల వేలంపాట ఆపాలని, బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కి అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ కోరారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం, సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం బొగ్గు గనుల వేలంపాటకు వ్యతిరేకంగా మదనాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ "దేశంలో 500 బొగ్గు గనులు ఉండగా ఇప్పటికే 300 బొగ్గు గనులను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టపెట్టారని నేడు 67 బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రైవేటు, కార్పొరేటు గుత్త పెట్టుబడిదారులకు వేలంపాట ద్వారా అప్పగించేందుకు సిద్ధమయ్యారని దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. గనులను ప్రైవేటు కార్పొరేటు శక్తులకు కట్టబెట్టడానికి పదో విడత వేలం ప్రక్రియ మొదలు పెట్టారని, రాష్ట్రానికి చెందిన జి.కిషన్ రెడ్డి గనుల శాఖ పదవి చేపట్టగానే తెలంగాణకు తీరని అన్యాయం చేయబోతున్నారని విమర్శించారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీరు నిరసిస్తూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గతంలో ఆంధ్రప్రదేశ్ కు టన్ను 3500 నుండి 4 వేల మధ్య అమ్మే సింగరేణి బొగ్గు అందక బహుశా ఆ సాకుతో టన్నుకి 18 వేలకు ఏకంగా ఆదాని ద్వారా నుంచి 17 లక్షల టన్నుల బొగ్గు కొన్నారు. ఈ భారం ఆ రాష్ట్ర ప్రజలు మోయాల్సిందే ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు ఆసాములకు కట్టబెట్టేందుకు నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ 2021- 22 బడ్జెట్లో ప్రకటించి 2025 నాటికి మొదట ఆరు లక్షల కోట్ల లీజుపై ప్రైవేటు వారికి అప్పగించారని ఆరోపించారు. ఆ తర్వాత 11 లక్షల కోట్లు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించాలని భావించారు. కీలకమైన కోల్మైన్ రంగంలో ఈ వేలంపాట ప్రక్రియకు తలుపులు తీయడం మరో విధమైన ప్రైవేటీ కరుణ దారి విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఐరన్ ఓరు క్యాప్టింగ్ మెయిన్స్ ఇవ్వకపోవడం ఆ రకంగా దాన్ని నష్టాల్లోకి నెట్టేయడం ఆ తర్వాత ప్రైవేటు వారికి అప్పగించడం మరోరకమైన ప్రైవేటీ కరణ ప్రక్రియ కాబట్టి దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఈ ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జూన్ 28న జరిగే నిరసన కార్యక్రమాన్ని కూడా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, మండల కార్యదర్శి వెంకట రాములు, కొత్తకోట మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, మండల నాయకులు ప్రసాద్, విష్ణు, వెంకటేష్, మొగిలి, మణి వర్ధన్, మాసన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మరమ్మతు పనులను పరిశీలించిన ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి



కన్నాయిగూడెం, జూన్ 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోనీ ప్రాజెక్ట్ అధికారి, ఐటీడిఏ ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ మారుమూల గ్రామాన్ని సందర్శించి పాఠశాలలో మరమ్మతు పనులు మరియు గ్రామంలోని కనీస సౌకర్యాలను పరిశీలించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను మాజీ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి సందర్శించి పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, స్టాక్ లభ్యత, కేంద్రానికి వచ్చే చిన్నారులపై ఆరా తీశారు. వర్షాల కారణంగా రవాణా అవసరం ఉంటుందని అంగన్‌వాడీ టీచర్లు నివేదించారు. ఈ విషయంలో, 3 నెలల స్టాక్‌ను సాధారణంగా సబ్ డిపోకు మరియు నిర్దిష్టంగా అంగన్‌వాడీ కేంద్రానికి మార్చడానికి జీసీసీ వాహనాన్ని ఏర్పాటు చేయాలని జీసీసీ మేనేజర్‌ను ఆదేశించారు. అలాగే పాఠశాలలో మరమ్మతు పనులు చేపట్టి సంబంధిత ఇంజనీర్‌తో సమన్వయం చేసుకుని ప్యాచ్ వర్క్‌లు, కిచెన్ షెడ్ లెవలింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు, సెప్టిక్ ట్యాంక్ లీకేజీలు, వెంటనే చేపట్ట ఇప్పటికే ఉన్న ఆర్ఓ వాటర్ ప్లాంట్‌కు ఏటీడీవోతో సమన్వయం చేసుకుని మరమ్మతులు చేయాలని హెడ్‌మాస్టర్‌కు సూచించారు. ప్రాజెక్ట్ అధికారితో సంభాషణలో కొండాయి నుండి ఐలాపూర్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్స్, బోర్ వెల్ ఫ్లషింగ్, బీఎస్ఎన్ఎల్ టవర్ ఆపరేషనల్ మరియు డెప్యూటీ ఈఈ ఎన్పీడీసీల్ సమన్వయంతో విద్యుత్ కనెక్షన్‌ను సర్పంచ్ అభ్యర్థించారు. ఇంకా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రేపు ఐలాపూర్ గ్రామాన్ని సందర్శించి, రాబోయే వర్షాకాలంలో రోడ్డు అత్యవసర మరమ్మతులను అంచనా వేయడానికి మరియు సంబంధిత హెడ్ మాస్టర్ సమన్వయంతో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేయడమే కాకుండా పాఠశాలలో మరమ్మతు పనులను కూడా ప్రారంభిస్తారు.

# బిర్ల ఐలయ్య కీ మంత్రి పదవి రావాలని దేవుళ్లకు టెంకాయల అర్పణ





రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి మంత్రి పదవి రావాలని కోరుతూ రాజపేట మండలంలోని శివాలయం, పంచముఖ హనుమాన్, దేవాలయాల్లో రాజాపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు అర్పించారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి ఐలయ్యతోనే సాధ్యమని, సేవాగుణం కలిగిన నాయకుడు అని ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి విశ్రాంతి లేకుండా తన బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రజలకు చేరువగా ఉండే వ్యక్తి అని కొనియాడారు. కరోనా కష్ట కాలాల్లో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు నిలబెట్టినా వ్యక్తి అని అలాంటి మంచి నాయకుడిని ముఖ్యమంత్రి గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని మండల యువజన కాంగ్రెస్ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడీగే పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బల్ల యాదేశ్, సీనియర్ నాయకులు నిమిలా కేదారి, అంకతి బాలయ్య, గౌటే లక్ష్మణ్, కళ్లెం పాండు, బాలరాజు గౌడ్, రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రావణ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్ కుమార్, మండలం మహిళా నాయకురాలు ఠాకూర్ విజయ భాయ్ సింగ్, యాదగిరి, కాకల్ల శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, రామ్ రెడ్డి, సిద్ధులు మరియు ఎన్ ఎస్ యు అధ్యక్షులు శ్రీను, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిర్లా అభిమానులు, అందరూ పాల్గొని టెంకాయలు అర్పించుకున్నారు .

# కౌలు రైతులను ఆదుకోవాలి

**– వ్య. కా. సం. నేత ధనుంజయనాయుడు విజ్ఞప్తి**



పాలకవీడు, జూన్ 26(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయం చేసే వారిలో 70 శాతం మందిపై గా కౌలు రైతులే ఉన్నారని వారికి ప్రభుత్వ భరోసా కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కౌలు రైతులకు హక్కు పత్రాలు ఇచ్చి వారికి ప్రభుత్వ పరంగా భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాలకవీడు మండలంలో ఉన్న పోడు భూముల దేవాలయ భూముల రైతులతో సహా కౌలుదారులందరికీ రక్షణ చట్టం కల్పించాలని, కేవలం నోటి మాటతో కౌలుకు తీసుకొని పొలం సాగు చేయడం అనుకున్న విధంగా ముందుగానే యజమానికి కొంత ఏక మొత్తం గా చెల్లించడం రెండు ధపాలుగా సొమ్ము చెల్లించడం రివాజుగా మారినది అని పంటలు పండించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందకపోవడం వల్ల ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి పెట్టుబడి కొరకు కౌలు రైతులు చేయి చాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ స్థితి నుంచి గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వకపోవడం వల్ల కౌలు రైతులు నానా అవస్థలు పడి ఆత్మహత్యల పాలయ్యారని ఎన్నికల సందర్భంగా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆ హామీ నిలబెట్టేందుకు తగు కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. పోడు భూముల రైతులకు పట్టాలిచ్చి వారికి కూడా రైతుబంధు రైతు బీమా సౌకర్యం కల్పించాలని సిపిఐ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా అనేక ఉద్యమాలు నిర్వహించిందని, ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా ప్రభుత్వ స్పందన రాకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే క్రమంలో రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన ఈ తరుణంలో కౌలు రైతులకు ఇచ్చే రాయితీలను ముందుగా ప్రకటించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని చులకన బావతో చూస్తోందని, కనీసం రాష్ట్ర ప్రభుత్వమైన, వివేచనతో రైతుల బాధలను గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులందరూ రైతు కుటుంబాల్లో నుంచి వచ్చిన వారేనని అందువల్ల రైతుల పట్ల కౌలు రైతుల పట్ల తగు రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



యాచారం, జూన్ 26(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం రోజు ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా బుధవారం రోజు యాచారం మండలం లో ఉన్న ప్రభుత్,ప్రైవేటు పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,



విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిటీ ఎగ్జిక్యూటివ్ మించ సందీప్, రాఘవ్, కార్తీక్, ప్రశాంత్, మణి, గణేష్, సిద్దు, ఓబ్లేష్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పైపులు విక్రయించిన మార్వాడి షాప్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**– చర్యలు తీసుకోవాలంటూ వినియోగదారులు అధికారులకు విజ్ఞప్తి**




రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో రాందేవ్ ఎలక్ట్రికల్ షాప్ పేరుతో నడిపిస్తున్న మార్వాడి షాప్ నకిలీ పైపులు విక్రయించడంతో బుధవారం వినియోగదారుడు పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గృహంలో నీటి సరఫరా నిమిత్తం వినియోగించే ప్లాస్టిక్ పైపులు పేరొందిన ఆశీర్వాద్ కంపెనీకి చెందినవి అంటూ డూప్లికేట్ పైపులను అధిక ధరకు విక్రయించారు. ఈ విషయాన్ని గమనించిన సదరు బాధ్యత వినియోగదారుడు పోలీస్ స్టేషన్ లో డూప్లికేట్ పైపులను అప్పగించి ఫిర్యాదు చేశారు. ఎస్సై సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఈ సందర్భంలో షాప్ కు ఎలాంటి లైసెన్స్ కూడా లేదని తేలింది. మార్వాడి షాప్ యజమాని పై కేసు నమోదు చేసి షాప్ ను సీజ్ చేయాలని అటు పోలీసులను వినియోగదారుల బాధ్యత వినియోగదారుడు కోరారు.

# దళిత గిరిజనులకు రాష్ట్రంలో రక్షణ కరువు

- దళిత ఆదివాసుల పైన దాడులు చేయడం హేయమైన చర్య
- దళిత గిరిజనుల పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మాయ్య





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో దళిత గిరిజనుల పైన దాడులు పెరిగిపోయాయని తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ య్య ధ్వజమెత్తారు. గత వారం రోజుల నుండి తీసుకుంటే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాతో పాటు, రంగారెడ్డి జిల్లాలోదళిత గిరిజనుల పైన, ఆదివాసుల పైన దాడులు పెరిగాయని మండిపడ్డారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల గడుస్తున్న ఇప్పటికీ సభ్య సమాజం తలదించుకునే విధంగా నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, ముళ్ళ చింతపల్లి గ్రామంలో ఆదివాసి చెంచు మహిళను తన సొంత పొలం అమ్మిన డబ్బులు అడిగినందుకు నాలుగు రోజుల నుండి నిర్బంధించి అత్యాచారం చేసి మర్మంగాలపై డిజిల్ పోసి నిప్పంటించి దాడి చేసిన బండి వెంకటేష్, బండి శివ, బండి ఈశ్వరమ్మ లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిన్న జరిగినటువంటి సంఘటన రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, కేసరం గ్రామంలో బ్యాగరి రాములు కొడుకు బ్యాగరి యాదగిరి ఏడో తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థి జామ పండ్లు కోస్తాడని నెపంతో కాళ్లు చేతులు కట్టేసి అతి కిరాతకంగా కొట్టిన మధుసూదన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం పెద్ద దగ్గర గ్రామంలో పేరుమల్ల వెంకటస్వామి పైన ఎర్రగుల్ల గౌనికాడి సుధాకర్ తల పగలగొట్టి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. నారాయణపేట జిల్లా, కోటకొండ గ్రామంలో ఏకంగా దళితవాడలపై దాడి చేయడం చూస్తుంటే 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ దళిత గిరిజనులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నర్సింహ్మాయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అంకిల్ల రఘునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యామ్ సుందర్, నియోజకవర్గ అధ్యక్షులు తొల మాసయ్య, హనువాడ మండల అధ్యక్షులు ధర్పల్లి బాలకృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పాఠశాలలు బంద్





ఆత్మకూర్, జూన్ 26(తీన్మార్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాసంస్థల బంద్ కి ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం రోజు వనపర్తి జిల్లా అమరచింత, ఆత్మకూరు కేంద్రంలో స్కూల్స్ బంద్ చేసి విద్యార్థులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుంది. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఎస్పిడి జిల్లా కన్వీనర్ అఖిల్ మండల కార్యదర్శి ఎం.రాజేష్,సోషల్ మీడియా కన్వీనర్ విగ్నేస్, ఉదయ్ గౌడ్, ఆదిత్య, సందీప్, వంశి, నవీన్, తిరుమలేష, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటే శంకరయ్య మృతి

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే
- వేముల వీరేశం





రామన్నపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్): పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోటె శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందినారు నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం వారు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, జింకల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు గుత్త నర్సిరెడ్డి, జెల్ల వెంకటేశం, మొహమ్మద్ నాసర్, నకిరేకల్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు మోటె రమేష్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, కోట సుధాకర్, మోటే మహేష్, మొహమ్మద్ అజార్, తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు

ప్రమాదాల నివారణకే అవగాహన వారోత్సవాలు
- విద్యుత్ భద్రత సూచనల పాటించాలి
- సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రాజు



పాలకవీడు, జూన్ 26(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ కర్మాగారంలో భారత ప్రభుత్వం ఆధ్వర్యం లోని నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్ ఎస్ సి, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ సి ఈ ఏ వారి మార్గదర్శకాల ప్రకారం జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల ఎన్ ఈ ఎస్ డబ్ల్యూ ను బుధవారం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎన్.శ్రీనివాస రాజు ఎలక్ట్రికల్ ఏజీఎం పస్య నరసింహారెడ్డి, సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ




వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ 2024 సంవత్సరపు విద్యుత్ భద్రత నినాదం అయినా విద్యుత్ వినియోగంలో సురక్షితమైన భద్రత విధానాలను అవలంబించడం ద్వారా జీవితాన్ని సురక్షితం చేసుకోవాలి అనే విషయం గురించి వివరిస్తూ కర్మాగార పని ప్రదేశాలలో విద్యుత్ సంబంధిత భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండేలా భద్రత పరికరాలను ధరించి పనిచేయాలని, అత్యంత చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు కారణం అవుతాయని మరియు కర్మగారంలో క్రమశిక్షణతో సాంకేతిక అవగాహనతో ప్రతి రోజును జీరో ఇన్సిడెంట్స్ డే గా మార్చుకోవటం వల్ల భద్రత పునాదులపై కుటుంబం సమాజం నిరంతరం పరిపూర్ణమైన అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ ఎం.వేణు సీనియర్ మేనేజర్ ఎల్ బాబు రావు, ఎలక్ట్రికల్ మేనేజర్ వి రమేష్, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 13వ వార్షికోత్సవం

- విశేష పూజా కార్యక్రమాలు
- సామూహిక అన్నదాన కార్యక్రమాలు





గరిడేపల్లి, జూన్ 26(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం, కీతవారిగూడెం గ్రామం నందలి శ్రీహరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి త్రయోదశ వార్షికోత్సవ మహోత్సవము అత్యంత వైభవోపే తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, మామిడి తోరణాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనము, దీక్షాధారణ, రక్షాబంధనము, పంచగవ్య ప్రాసనము, స్వామివారికి మహన్యాస పూర్వకంగా రుద్రాభిషేకము శ్రీలక్ష్మీ గణపతి, రుద్ర, నవగ్రహ, వాస్తు హెూమములు, మహాపూర్ణాహుతి, స్వామి వారికి పుష్పాలంకరణ, దేవాలయ అధ్యక్షులు అమరగాని బక్కయ్య, నారాయణమ్మ దంపతుల చేతుల మీదుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు, పిల్లలు, చుట్టుపక్కల గ్రామల భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొంగుబంగారమై కొలువున్న శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దర్శనం చాలా విశేషమని కమిటీ వారు తెలియజేశారు. పూజా కార్యక్రమాలు దేవాలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్య శర్మ , శ్రీరామయ్య శర్మ, ఉపేందర్ శర్మ, పవన్ కుమార్ శర్మ, ప్రణయ్ శర్మ, అనిల్ కుమార్ శర్మ, తదితరులు నిర్వహించారు.

# జడ్.పి.హెచ్.ఎస్ జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ అడిక్షన్ పై అవగాహన సదస్సు

- పాఠశాల విద్యార్థులకు డ్రగ్ అబ్యూస్ అంశంపై అవగాహన సదస్సు
- జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి






జవహర్ నగర్, జూన్ 26(తీన్మార్ న్యూస్): జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు, వికలాంగుల మరియు వయోవృదుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ అబ్యూస్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కృష్ణ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్కు దూరంగా ఉందాం భవిష్యత్తును కాపాడుకుందామని, కొత్తపుంతలతో మత్తు పదార్థాలు మార్కెట్లోకి వస్తున్నాయని, చిన్నారులు వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని సమాజానికి మేలు చేసే విధానం అలవర్చుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జవహర్నగర్ కార్పొరేషన్లోని జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ అభ్యూస్ అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆదిలోనే మనిషి జీవితం అంతమవుతుందని, విచ్చలవిడిగా పెరిగిపోయిన డ్రగ్స్ను ఉక్కుపాదంతో అరికడదామని అన్నారు. మత్తును తీసుకునే వారికి మంచిని బోధించాలని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రశ్నించే తత్వం పెంచుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మరితో యువత భవిత విచ్ఛిన్నం అవుతుందని, చేయిచేయి కలుపుదాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, డీపీఈవోలు నవీన్కుమార్, ఫయాజ్ ఉద్దీన్, సీడబ్ల్యూసి మెంబర్ రామ్మోహన్, ఎంఈవో శశిధర్, సీడీపీవో స్వాతి, జవహర్నగర్ ఎస్ఎచ్వో నాగరాజు, ఎస్సై అనిల్కుమార్యాదవ్, ప్రధానోపాధ్యాయుడు ఆజమోహినుద్దీన్, జిల్లా, మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త కి డాక్టరేట్ ప్రదానం

- గుర్తించిన ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) సంస్థ
- సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్. ముప్పిడి రవి






నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): సామాజిక సేవ కార్యక్రమాలకి గానీ ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) సంస్థ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. నియోజకవర్గం లోని నార్కట్ పల్లి మండల ఔరవాని గ్రామానికి చెందిన ముప్పిడి రవి పుడమి నేషనల్ బ్లడ్ ఫౌండేషన్ సృస్తికర్త అయినటువంటి డాక్టర్ కృష్ణంరాజు తో పనిచేస్తూ మన తెలంగాణాలో పలు జిల్లాలలో రక్తం అవసరం ఉన్నవారికి కొన్ని వందల మందికి రక్త ధాతలని పంపించి అవసరం తీర్చి సోషల్ వర్కర్ గా గుర్తింపు పొంది అనేక రకాల సేవ కార్యక్రమాలలో పాల్గొని ముందుండి నడిపిస్తూ సేవ చేస్తుండేవారు. వారు చేసే సేవలకు ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) వారు విడుదల చేసిన డాక్టరేట్ డిగ్రీ కి నామినేషన్ లో ఎంపికైయ్యారు. ఈ అవార్డు ను ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చే సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా ఢిల్లీ లో గౌరవ డాక్టరేట్ ని అందుకోనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# మాదిగల కవాతును విజయవంతం చేయండి

- ఇంజ మహేష్ మాదిగ



రాజాపేట జూన్ 26(తీన్మార్ న్యూస్): జులై 7న నిర్వహించే మాదిగల కవాతును జయప్రదం చేయాలని మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా, జులై 7వ తేదీన తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నిర్వహించే, మాదిగల ఆత్మగౌరవ కవాతు సభను మాదిగలు, మాదిగ ఉప కులాల విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, రాజాపేట మండల ఎంఈఎఫ్ నాయకులు, అంకురి విజయ్ కుమార్ మాదిగ, పెద్దొల్ల సమ్మయ్య మాదిగ, కోయ కనకయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు, కొమ్ము వేణు మాదిగ, బిచ్చల సన్నీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో పడితే జీవితాలు చిత్తు

- నేరేడుచర్ల లో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ



నేరేడుచర్ల, జూన్ 26(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపాటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తుపదార్థాలపై వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం క్రమంగా వ్యక్తులను బానిసలుగా మారుస్తుందని ప్రధానంగా యువత వీటికి అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రధానంగా యువత గంజాయి తదితర మత్తుపదార్థాలకు అలవాటు పడొద్దని వీటికి బానిసలుగా మారిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని తల్లిదండ్రులు పిల్లల నడవడికను గమనిస్తుండాలని ఆలస్యం చేస్తే మాత్రం తీవ్ర దుష్పరిణామాల బారిన పడతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మాదకద్రవ్యాల నియంత్రణకు బకద్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మాదక ద్రవ్యాల వినియోగంతో యువత జీవితం నాశనం చేసుకోవద్దు
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం
- మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తుంది
- మాదకద్రవ్యాల రవాణాలో ఎంతటివారున్న ఉపేక్షించెది లేదు
- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి
- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి







మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం చేసుకోవద్దని, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా దూరంగా ఉండాలని అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా కూడలి వరకు జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ కూడలి నందు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నట్లు, పిల్లలు, యువత లక్ష్యం చేసుకొని మాదక ద్రవ్యాల సరపరా జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాలు సరఫరా, వినియోగం పై పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మహబూబ్ నగర్ ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం రవాణా ప్రమాదకరంగా పరిణమిస్తున్న నేపథ్యంలో తెలంగాణ పోలీస్ శాఖ నిఘా విస్తృతం చేసింది, మాదకద్రవ్యాల నిరోధించడానికి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాలో ఎంతటివారున్న ఉపేక్షించబోమని అన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా సరైన నిర్ణయాలు తీసుకోని వారి జీవితాలను సక్రమమైన మార్గంలో ముందుకు వెళ్లాలని, మీరందరి భవిష్యత్తు చక్కగా ఉండాలని కోరారు. చక్కగా చదువుకొని ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న మీ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలకు అనుగుణంగా జీవితంలో ముందుకు వెళ్లాలని ఒక్కసారి ఈ మాదకద్రవ్యాల బారిన పడి టేస్ట్ చూద్దామని అనుకున్నారంటే ఒక్కసారి తో ఆగిపోకుండా అనేకసార్లు తీసుకొనడం వలన మీ ఆరోగ్యము క్షీణించడమే కాకుండా మీపై క్రిమినల్ కేసులు కూడా అవుతాయి అట్టి కేసులలో కూడా 10 సంవత్సరాలు లేక జీవిత ఖైదు కూడా పడే అవకాశం ఉండడం వల్ల, మీ యొక్క జీవితం మొత్తం జైల్లో ఉండి శిక్షను అనుభవించవలసి వస్తుందని అన్నారు. అందుకనే యువత ఎవరు కూడా తమ జీవితాన్ని ఈ మాదకద్రవ్యాల బారిన పడకుండా చూసుకోగలరని అలాగే గంజాయి అమ్ముతున్నట్లు ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కి గానీ, జిల్లా కంట్రోల్ రూం నెంబర్ 8712659360 గానీ లేకా మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేయడం పోలీసులు మాత్రమే కాకుండా ప్రజలతోపాటు ఇతర విభాగాల సహకారం కూడా ఉండాలని అన్నారు. కలిసికట్టుగా డ్రగ్స్ పై యుద్ధం చేస్తే డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ చూడొచ్చని తెలిపారు. అనంతరం జిల్లా పోలీసుల తరపున మాదకద్రవ్యాల నివారణ మరియు రవాణా పై వ్యాసరచన మరియు ఉపన్యాసం పోటీలు నిర్వహించగా, జిల్లా పరిషత్ కార్యాలయంలో హాల్ నందు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఐపీఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ భాస్కర్ రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జెరినా బేగం, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు జీవితాలను బలి చేసుకోవద్దు



- టేక్మాల్ ఎస్సై మురళి

టేక్మాల్, జూన్ 26(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండల కేంద్రంలో బుధవారం నాడు మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా టేక్మాల్ మండల పోలీసు బృందం ఆధ్వర్యంలో ఎస్సై మురళి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులకు టేక్మాల్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం కూడలి వద్ద ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి, పోలీసు బృందం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజపేట పాల సొసైటీ చైర్మన్ గా భాస్కర్ గౌడ్




రాజాపేట, జూన్ 26(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రం మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ ఎన్నికలు బుధవారం జరిగాయి. నూతన చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ, చెలిమలపల్లి నాగరాజులు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీల నాయకులు కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన చైర్మన్ సంధిలా భాస్కర్ గౌడ్ ను పలువురు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు డైరెక్టర్లు పాడి రైతులు పలువురు సత్కరించి అభినందించారు.

# బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీ నిర్వహించాలి

- మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి
- 1098 చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నంబర్ పై అవగాహన కలిగించాలి
- బాల కార్మికులు కౌమార బాల కార్మికులపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం
- బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి
- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి






మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): బాల కార్మికులు పనిచేసే ప్రాంతాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం లో మాట్లాడుతూ 14 నుండి 18 సంవత్సరం లోపు వయస్సు మధ్య గల కౌమార దశ బాల కార్మికులు మరియు 0 నుండి 14 సంవత్సరముల లోపు వయస్సు బాల కార్మికులపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాల కార్మికులు, కౌమార దశ పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై సమీక్షించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ మండలం లలో హెూటళ్ళు, నిర్మాణ రంగం లో, భిక్షాటన,ఇటుక బట్టీ లు, ఇతర చోట్ల, ప్రమాద కర పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు కార్మిక శాఖ అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి తనిఖీ లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాలకార్మికులను, కౌమార దశలో ఉన్న బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాల కార్మికులు, కౌమార దశ పిల్లలను బాలల సంరక్షణ కమిటీ కి అప్పగించి వారి సంక్షేమం కు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల కార్మికులు, కౌమార వయస్సు బాల కార్మికులు పాఠశాల, కళాశాల లో ఉండాలని, పని లో ఉండ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించి తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరం ల లోపు,14 నుండి 18 సంవత్సరంల లోపు బాలలను పని లో పెట్టుకున్నా వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారికి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ మహిళా, శిశు సంక్షేమశాఖ, పరిశ్రమలు, విద్య, బాలల సంరక్షణ అధికారి, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయం తో జిల్లా మహిళా సమాఖ్య, మండల మహిళా సమాఖ్య ల ద్వారా బాలల సంరక్షణ, బాల కార్మికులు చట్టాలపై అవగాహన కలిగించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణ కు గురైన, పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ తో పాటు కార్మిక శాఖ రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించి సాధారణ జీవనం లో ఉన్నారా కేసు వారీగా వచ్చే సమావేశం లో సమీక్ష చేస్తానని అన్నారు. సమావేశం కు పూర్తి సమాచారం తో హాజారు కావాలని అధికారులకు ఆమె సూచించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు పరిశ్రమల శాఖ జి.ఎం.బాబూ రావు మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీ లు నిర్వహిస్తే బాల కార్మికులను గుర్తించే వీలు వుంటుందని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ బాబూ రావు, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.కృష్ణ, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ డి.డి. పాండు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కను నాటి.ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ కి మద్దతు





- తెలిపిన అల్వాల్ గ్రామ గోశాల వ్యవస్థాపకుడు రాములు విరాట్ యాదవ్

వనపర్తి ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): పర్యావరణ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి. అనే నినాదంతో పర్యావరణ రక్షణ కొరకై కొల్లాపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్నటువంటి(ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ ) చీర్ల కృష్ణ సాగర్ కు మద్దతుగా అల్వాల గ్రామ,జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోశాల వ్యవస్థాపకులు రామ్ విరాట్ యాదవ్ గోశాలలో బుధవారం ఉదయం మొక్క ను నాటి మద్దతు తెలియచేశారు. ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్కను నాటిన భవిష్యత్తులో కరువు కాలం రాబోదనీ అయ్యన తెలిపారు.

# రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయండి

- నిబంధనల పేరుతో రైతులను మోసం చేయవద్దు
- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు




గరిడేపల్లి, జూన్ 26(తీన్మార్ న్యూస్): వానాకాలం సీజన్ ప్రారంభం అయి రైతాంగం మొత్తం వ్యవసాయ పనులలో బిజీగా వున్నారని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా నిధులను వెంటనే ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్న తరుణం లో, రైతు భరోసా ఎవ్వరికి ఇవ్వాలి, ఏ విదంగా ఇవ్వాలి, అని అభిప్రాయ సేకరణ పేరుతో సమయానికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీకీ అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేసి ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## జూన్ 30 నుంచి డీఏవో పరీక్షలు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో 53 డివిజనల్ ఎకౌంట్స్ అధికారుల (డీఏవో) పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష తేదీలు విడుదలయ్యాయి. జూన్ 30వ తేదీ నుంచి జులై 4 వరకు మల్టీసెషన్స్‌లో ఆన్‌లైన్ విధానంలో రాతపరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టీజీపీఎస్సీ ప్రకటన వెలువరించింది. మొత్తం 2 పేపర్లకు ఈ పరీక్ష జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరుగుతుందని కమిషన్ ప్రకటనలో పేర్కొంది. జూన్ 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషన్ సూచించింది.స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్ష-2024కు సంబంధించిన నోటిఫికేషన్ ఈ రోజు విడుదల అవనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో రాత పరీక్షలు ఉంటాయి. ఈ పరీక్ష ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో అర్హత సాధించి ఉంటే సరిపోతుంది. టైర్-1, టైర్-2 తదితర పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.ఇప్పటికే ఎస్ఎస్‌సీ జాబ్ క్యాలండర్ 2024 విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్యాలెండర్ ప్రకారం ఎస్ఎస్‌సీ సీజీఎస్ 2024 నోటిఫికేషన్ జూన్ 24న వెలువడనుంది. అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో జులై 24 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలుసుకోవచ్చు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన



- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్
- ఎరుకల వెంకటేష్ గౌడ్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 26(తీన్మార్ న్యూస్): తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినటువంటి ధ్యానబోయిన లక్ష్మి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉస్తేపు బాలరాజు, ధ్యాన బోయిన బొందయ్య, ధ్యాన బోయిన వెంకటేష్, ధ్యాన బోయిన మల్లేశం, మరియు మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం పనుల పరిశీలించిన జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా, జూన్ 26 (తీన్మార్ న్యూస్): బుదవారం బండారుపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ కు సమీపం లో ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. పరిశిలించారు. ఈ సందర్భంగా పంచాయితీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ 298/62 సర్వే నెంబర్ లో 6 ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం కు సంబంధించిన 400 మీటర్, 100 మీటర్ రన్వే బాస్కెట్బాల్ గ్రౌండ్ల టేబుల్ టెన్నిస్ కోర్ట్ స్విమ్మింగ్ పూల్ పార్కింగ్ డిజైన్ల తదితర వివరాలు కలెక్టర్ కు తెలిపారు. ఇండోర్ స్టేడియం కు సంబంధించిన స్థలమును ముందుగా చదును చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఇంచార్జ్ ఈ డి తుల రవి, పంచాయితీ రాజ్ ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి మొత్తం ధరఖాస్తులు.. 71

సిద్దిపేట: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 71 దరఖాస్తులు వచ్చాయి.

# తెరపైకి లీగల్ దందా...!

హైదరాబాద్: తెలంగాణ సాధించుకున్న తర్వాత హైదరాబాద్ భూములను బంగారు బాతులా మార్చేశారు బీఆర్ఎస్ పెద్దలు. అందుకు మొదట లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియల్ వ్యవస్థలను తమకు అనుకూలంగా మార్చేసుకున్నారు. ఈ మూడింటిని తమకు అనుకూలంగా కట్టేసిన బీఆర్ఎస్ పార్టీ, లెజిస్లేచర్‌తో ఎమ్మెల్యేలను కొనుగొలు చేసింది. పార్టీలను వీలీనం చేసుకుంది. ఎగ్జిక్యూటివ్‌కు సంబంధించి బిహార్ బ్యాచ్‌ని నమ్మేసి ఇష్టానుసారంగా వారికి దగ్గరగా ఉండే నాయకులకు భూములు దొచిపెట్టింది. అందరినీ కాపాడుతుందని ఆశించే న్యాయ వ్యవస్థను కూడా నాశనం చేసింది. లాభాలు ఆర్జించేలా ఉండే నిర్ణయాలకే ప్రయారిటీ ఇచ్చింది. ఆర్టీసీ సమ్మెలో, ధర్నా చౌక్ అంశాల్లో ఎలా అయితే వాదించారో, అలానే భూ కుంభకోణాల్లో వారు చెప్పిందే వేదం. వారి లీగల్ ఓపినియన్ ఏది అంటే అదే. రెవెన్యూ అధికారులను వేధించి పాత ఫైల్స్‌తో వారికి సొంత లాభం జరిగేలా, వేల కోట్ల కుంభకోణాలకు పాల్పడ్డారు. ఆ భూముల విలువ ఈరోజు లక్షల కోట్లకు చేరిపోయాయి. బీఆర్ఎస్ పార్టీకి బినామీగా ఉండే ఫినిక్స్ లాంటి కంపెనీలకు ఈజీగా అన్నీ ఇచ్చేశారు. వారి సొంత పనుల కోసం వందల ఎకరాలను లిటిగేషన్‌లోకి నెట్టారు. నగర శివార్లలో ఉండే భూములపై కన్నేసి, 40 ఏండ్ల క్రితం రికార్డ్స్‌ని తెప్పించి డబ్బులు దండుకున్నారు. మాజీ అడ్వకేట్ జనరల్ అధికారులపై ఫైళ్లు విసిరి తమకు నచ్చినట్టు దందా సాగించారు. బాచుపల్లి వ్యవహారమే ఇందుకు నిదర్శనం.ఏపీ ల్యాండ్ రీఫామ్స్ (సీలింగ్) యాక్ట్ ప్రకారం బాచుపల్లిలోని సర్వే నెంబర్ 41, 83, 132, 133, 135, 136, 330, 335, 336లో 116 ఎకరాలతో పాటు మధునపల్లిలోని సర్వే నెంబర్ 187/1, 187/2,252/2,248/6 మరియు పెద్దగొన్నూరులో మరో ఐదు సర్వే నెంబర్స్‌తో కలిసి సీసీ నెంబర్ 702/ఎం/75తో 1976లో సిలింగ్‌పై ఉత్తర్వులు వచ్చాయి. దీనిపై అప్పిలెంట్ ట్రైబ్యునల్ ఎల్ఆర్ నెం.382/1977 హైదరాబాద్‌లో 4-8-1977లో ఆర్డర్ ఇచ్చారు. ఇందులో బాచుపల్లికి చెందిన రెండు సర్వే నెంబర్స్ 15, 511 లోని 27 ఎకరాలు ఎక్కువ చూపిస్తూ, అప్పీల్‌కి వెళ్లారు. అందుకు సీఆర్పీ నెంబర్ 3266/1977 వేశారు. దీనిపై తీర్పు 21-03-1978లో ఎక్కడెక్కడ, ఎంతెంత భూమి ఉందో క్లియర్‌గా ఫ్యామిలీ నెంబర్స్‌తో పాటు ఇచ్చేసింది. హిందూ ఫ్యామిలీ యాక్ట్ ప్రకారం మైనర్స్‌కి వచ్చే రూల్స్ ప్రకారం పంచేశారు. ఇవన్నీ 40 ఏండ్ల క్రితం టైటిల్‌పై ముగిసిన అధ్యాయం. ఆ రోజుల్లో ఈ భూములను ఫ్రీగా ఇస్తామన్నా తీసుకోలేని పరిస్థితి. ల్యాండ్ రీఫార్మ్స్‌లో ఏం జరుగుతుందోననే భయంతో సాగు చేసుకున్న వారు కూడా వదిలేసి వెళ్లిపోయారు. ఏళ్లు గడిచాయి. తెలంగాణ వచ్చింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు భూముల లిటిగేషన్స్ కోసం జోరుగా వెతుకుతున్న సమయంలో లీగల్‌గా హైకోర్టులో సీఆర్పీ నెంబర్ 3266/1977 కనిపించింది. మైనర్స్‌గా ఉన్న వారి పరిస్థితితో పాటు అనేక లీగల్ ఇష్యూస్ ఉన్న 116 ఎకరాల భూమి బాచుపల్లిలో బంగారు బాతులా అనిపించింది. ఇంకేముంది, పంట పండింది అనుకున్న అప్పటి అడిషనల్ అడ్వకేట్ జనరల్ 2016లో చక్రం తిప్పారు. ల్యాండ్ రిఫార్మ్స్ తీర్పు ఇచ్చే ఆనాటి ఆర్డీవోతో ఓ తీర్పు ఇప్పించుకున్నారు. 1983లో చనిపోయిన వ్యక్తి కుటుంబం ముందుకు వచ్చింది. యూఎల్సీ కేసు నెంబర్ జీ1/216/82 లో క్లియర్‌గా 4 లక్షల 51 వేల 236 స్క్వేర్ మీటర్స్‌పై అప్పీల్స్‌కి వెళ్లారు. దీనిపైన యూఎల్సీ/74/89, 20-01-1989లో తీర్పు వచ్చింది. వీటన్నింటిని కలుపుకుని 10-05-2016లో విచారణ జరిపి ఆనాటి ఆర్డీవో నోటీసులు ఇచ్చారుతెలంగాణలో భూమి ఖాళీగా ఉంటే చాలు బిల్డింగులు కట్టేస్తారు. అదే క్రమంలో 30 ఏండ్లుగా రెవెన్యూ రికార్డులు, సబ్ రిజిస్ట్రార్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఉన్నారు. అయితే, ఓ అడుగు ముందుకేసి కొందరు, నగర శివార్లుగా పిలిచే బాచుపల్లి, బహుదూర్‌పుర, బౌరంపేట్, హాఫీజ్ పేట్, శేరిలింగంపల్లి, మాదాపూర్‌లో ఎప్పటి నుంచో కన్నేసి వేల కోట్లు సంపాదించారు. అలానే, అక్కడి భూములను పలువురికి అమ్మేశారు. ఆ భూములను తర్వాత పెద్ద పెద్ద అపార్ట్మెంట్స్‌లో నెల జీతం కోసం పనిచేసేవారు కొనుగోలు చేశారు. అలా 116 ఎకరాల్లో 16 ఎకరాలు కూడా ఖాళీగా లేవు. కానీ, మూడు ప్రధానమైన వ్యవస్థలను దగ్గరపెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ పెద్దలు సెటిల్మెంట్స్ చేశారు. మీ భూమిలోకి మేము వస్తాం అంటూ కొందరితో అగ్రిమెంట్లు చేయించి బెదిరించారు. దీంతో పొజిషన్‌లో ఎకరాల కొద్దీ ఉన్న కంపెనీలు, ఆనాటి కొనుగోలు దారులు కోట్లాది రూపాయలు చెల్లించారు. అదే అదునుగా అదనంగా రాసుకున్న 27 ఎకరాల్లో దందాలు కొనసాగించే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.మూడు చేతులు మారిన తర్వాత 2006లో ఆనాటి కూకట్‌పల్లి భూస్వాములు 10 ఎకరాలు కొనుగోలు చేశారు. డాక్యుమెంట్ నెంబర్స్ 22544, 22070, 21746, 20199/2006లో కొనుగోలు చేశారు. వీరంతా మర్రిపల్లి కుటుంబంలోని కొందరి నుంచి తీసుకున్నారు. మరికొంత మంది మర్రిపల్లి కుటుంబానికి చెందిన వారు ఇప్పటికీ 14 ఎకరాల్లో పొజిషన్‌లో ఉన్నారు. అలాగే, అవినాష్ కుటుంబం 8 ఎకరాల్లో పొజిషన్‌లో ఉంది. మిగతా 16 ఎకరాల్లో మిగిలినవారు ఉన్నారు. ఆనాడు పట్టాదారులపై ఈనాటికి ధరణిలో భూమి ఉంది. ఖాళీ ప్రదేశం కూడా కనిపిస్తోంది. కానీ, రెడ్డి ల్యాబ్స్‌ని బెదిరించినట్లే, అన్ని సర్వే నెంబర్స్‌ని బెదిరించి క్యాష్ చేసుకునే పనిని లీగల్ బ్యాచ్ స్టార్ట్ చేసింది. చౌరస్తాలో ఉన్న అదనపు 27 ఎకరాల భూమిని లిటిగేషన్‌లోకి నెట్టారు. రోడ్లు అన్నీ తీసివేయగా 24 ఎకరాలకు 40 ఏండ్ల రెవెన్యూ రికార్డ్స్‌కి అందరూ సమానంగానే ఉన్నారు. కానీ, జ్యుడీషియల్ దందా చేసే మాజీ అడ్వకేట్ జనరల్ లాంటి వారు రేట్లు పెరిగాయి, డెవలప్‌మెంట్స్‌కి ఇస్తే ఎంత ఇస్తావు అంటూ బేరాలు ఆడారు. 1977 రికార్డ్స్, ఫేక్ డాక్యుమెంట్స్‌తో వందల కోట్లు సంపాదించాలనే ఆశతో ప్రైవేట్ భూములపై పడి, ప్రభుత్వ ప్రతినిధులుగా చలమణీ అయ్యారు. అందుకే, 116 తో పాటు 27 ఎకరాల అదనపు చౌరస్తా గొడవ ఇంకా లీగల్‌గా ఉందని చెబుతున్నారు. మొత్తం 143 ఎకరాలు అంటూ చౌరస్తా భూములను ఎంచుకొని అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. మీరు పర్మిషన్ కోసం అప్లై చేస్తే మేము అడ్డుకుంటాం, మాకు ఏమిస్తారు, ఇస్తారా చస్తారా అంటూ టైటిల్ దారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఇదంతా, 2018 నుంచి ఇప్పటికీ నడుస్తున్న దందా. కూకట్ పల్లి భూస్వామి నుంచి మొదలుకొని మర్రిపల్లి కుటుంబ సభ్యులను మాజీ అడ్వకేట్ జనరల్ బ్లాక్ మెయిల్ చేశారు. ఇలా లీగల్ బ్లాక్ మెయిలింగ్ వ్యవహారాలతో ఒకప్పుడు సొంత కారు, ఇల్లు లేని ఆయన, ఇప్పుడు 5 వేల కోట్ల ఆస్తులను సంపాదించారని తెలుస్తోంది. ఆయన బినామీలు ఎంతటి 'సంతోషం'గా ఉన్నారో, లెక్కలన్నీ బయటకు తీస్తే అంతా విచారమే

# జూలై మొదటి వారంలో కేబినెట్ విస్తరణ

హైదరాబాద్, తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. జూలై మొదటి వారంలోనే విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అడుగు ముందుపడనుంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై ఢిల్లీ పెద్దలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.గతేడాది డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టింది. ఇదే రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత కేబినెట్ లో 11 మంది మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి ఈ సంఖ్య 12గా ఉంది. మరో ఆరు ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది.

వీటి కోసం పలువురు నేతలు చాలా రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రభుత్వ ఏర్పాటు తర్వాత? కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం?. ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇక నామినేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని యోచిస్తున్నారు.మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. మరికొంతమంది ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫలితంగా ఆయా జిల్లాల్లో సమీకరణాలు మారిపోతున్నాయి. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో రెడ్డి సామాజిక వర్గం నుంచి నలుగురు మంత్రులు ఉన్నారు. బీసీ, ఎస్సీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు ఉండగా? ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అయితే విస్తరణలో కూడా సామాజిక సమీకరణాలు కీలకంగా ఉంటాయని తెలుస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. అయితే ఇటీవలే బీఆర్ఎస్ కు చెందిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. దీంతో ఇక్కడ సీన్ మారిపోయింది. కేబినెట్ రేసులో ఆయన కూడా ఉన్నారన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇదే జిల్లా నుంచి మదన్ మోహన్ తో పాటు సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి రేసులో ఉన్నారు.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. తాజాగా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు.ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన మరో ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో?. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారిటీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన నేతకు ఇచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. దీనిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది?!

# గ్రేటర్ కు లేడీ సింగం

హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం వారం వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. గత వారం 18 జిల్లాల కలెక్టర్లను మార్చిన ప్రభుత్వం తాజాగా 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్(జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా ఆమ్రపాలిని నియమించింది. ప్రస్తుత కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ట్రాన్స్‌కో కమిషనర్‌గా బదిలీ చేసింది. తెలంగాణ సర్కార్ తాజాగా తీసుకన్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పుడు సీనియర్ అధికారుల కన్నా ఎక్కువ పవర్ ఫుల్‌గా ఉన్న ఆఫీసర్ కాట ఆమ్రపాలి. తాజా బదిలీల్లో ఆమెను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా కూడా నియమించారు. ఇప్పటికే ఆమె జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, ఊఉఅఒ మేనేజింగ్ డైరెక్టర్ , హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్ గా కూడా ఉన్నారు. ఆయా పోస్టుల్లో కొత్తగా ఎవరికీ బాధ్యతలు ఇవ్వకపోవడంతో కీలక బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారని అనుకోవచ్చు.కాట ఆమ్రపాలి 2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. చెన్నై ఐఐటీ నుంచి బీటెక్, బెంగళూరు ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం 2010 యూపీఎస్‌లో ఆలిండియా 39వ ర్యాంక్ సాధించి ఐఏఎస్ అయ్యారు. ఈ కారణంగా సొంత రాష్ట్ర క్యాడర్‌నే కేటాయించారు. అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారు. 2013లో వికారాబాద్ సబ్-కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వంలో కొన్నాళ్లు వరంగల్ కలెక్టర్ గా వ్యవహరించారు. 2018 ఎన్నికల సమయంలో అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా పనిచేసిన ఆమ్రపాలి, కేంద్ర ప్రభుత్వంలోకి డిప్యూటేషన్ వెళ్లారు. తర్వాత కేంద్ర సర్వీసులకు వెళ్లారుఆమ్రపాలి ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్నారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రొనాల్డ్ రాస్ సెలవుపై వెళ్లగా ఆమ్రపాలిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆ సమయంలో విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రజల ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో ఆమెను పూర్తి కమిషనర్‌గా నియమిస్తే సమర్థవంతగా పనిచేస్తారని భావించి ఈ నియామకం చేసినట్లు తెలుస్తోంది.ఆమ్రపాలి సొంత గ్రామం ఒంగోలు నగర చివరన ఉన్న ఎన్.అగ్రహారం. కాటా వెంకట రెడ్డి పద్మావతి దంపతుల మొదటి సంతానం. విశాఖలో ఉన్నత చదువులు చదివారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో 2010 ఏఐఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమ్రపాలి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకే కేటాయించారు. రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్‌గా పని చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేంద్ర సర్వీస్‌లకు వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి రాష్ట్రానికి వచ్చారు.ఆమ్రపాలి తన పనితీరుతో లేడీ సింగంగా గుర్తింపు తెచ్చుకున్నారు. విధు నిర్వహణలో చాలా కఠినంగా వ్యవహరిస్తారు. ఎక్కడా రాజీ పడే ప్రసక్తే ఉండదు. అవతలి వాళ్లు ఎలాంటి వారైనా, ఆమె చట్ట ప్రకారం పనిచేసుకుపోతారు. ఎవ్వరినీ కేర్ చెయ్యరు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఆమెకు కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. గతేడాది హెచ్ఎండీఏ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 7,200 చదరపు కిలోమీటర్లు, ఏడు జిల్లాల పరిధిలో ఉన్న హెచ్ఎండీఏపై తన మార్కు వేశారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ప్రమోషన్ లభించింది.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమితులైన ఆమ్రపాలి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. సిటీ వేగంగా విస్తరిస్తోంది. జనాభా సంఖ్య పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్యలు చాలా ఉన్నాయి. కుక్కల పెడద పెరిగింది. వర్షాకాలంలో వరదలు నగరాన్ని ముంచెత్తుతున్నాయి. మ్యాన్ హోళ్లు, డ్రెయినేజీలు ప్రమాదకరంగా మారతాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ సిటీని అంతర్జాతీయ స్థాయిలో మరింతగా అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత ఆమెపై ఉంటుంది.ఇక ఆమ్రపాలి భర్త సమీర్ శర్మ ఐపీఎస్ అధికారి. 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయనను 2018 ఫిబ్రవరి 18న పెళ్లి చేసుకున్నారు. సమీర్ శర్మది జమ్మూకశ్మీర్. ప్రస్తుతం ఆయన డామన్, దయ్యూలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ)గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**పమేలా సత్పతికి ...అదే ప్లేస్**

నాలుగు రోజుల క్రితమే 18 జిల్లాల కలెక్టర్లను మార్చిన ప్రభుత్వం తాజాగా మరోమారు బదిలీలు చేసింది. ఈ క్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని ఇటీవల బదిలీ చేసిన ప్రభుత్వం ఆమె స్థానంలో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతిని నియమించింది. అయితే తాజా బదిలీల్లో పమేలా సత్పతిని కొనసాగిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అనురాగ్ జయంతిని ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయ జోనల్ కమిషనర్‌గా నియమించారు.కరీంనగర కలెక్టర్ పమేలా సత్పతి బదిలీ నిలిచిపోవడం వెనుక ఏం జరిగిందన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పమేలా సత్పతిని కరీంనగర్ కలెక్టర్‌గా నియమించింది. ఆమె సారథ్యంలోనే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. మరోవైపు కలెక్టర్ పనితీరుపై కూడా ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేవు. ఈ నేపథ్యంలో ఆమెనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.పమేలా సత్పతి బదిలీపై కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఒత్తిడి చేశారని తెలుస్తోంది. కలెక్టర్ పనితీరు బాగున్నందున ఆమె బదిలీ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఇటీవల బదిలీ అయినా.. ఆమె విధుల నుంచి రిలీవ్ కాలేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజాగా బదిలీల్లో పమేలా సత్పతిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిసింది.కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. పైరవీలు అంటే అసలే పడదు. ఏదైనా పని మీద వచ్చేవారు ఎవరితోనైనా పైరవీ చేసుకొని వస్తే కలెక్టర్‌కు అసలు నచ్చదు. సమస్య పరిష్కారానికి డైరెక్టుగా వెళితే మాత్రం పరిష్కారానికి చొరవ చూపిస్తుంటారు. అధికారులు సైతం వనికి పోతుంటారు అర్హులైన వారు జెన్యూన్‌గా ఉంటే కచ్చితంగా సమస్య పరిష్కారానికి ముందుగా చర్యలు తీసుకుంటారు. అసలైన పేదలకు అన్యాయం జరగవద్దని నిత్యం సమావేశంలో చెబుతూనే ఉంటారు. అవినీతిని మాత్రం సహించరు. జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంతో ప్రధానంగా కృషి చేస్తున్నారు. ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు

# నేరేడుమెట్ లో దారుణం..

## మైనర్ బాలికపై ఐదుగురు యువకుల గ్యాంగ్ రేప్.

మేడ్చల్: మైనర్ అమ్మాయిని ట్రాప్ చేసిన యువకుడు గ్యాంగ్ రేప్ చేసిన ఘటన నేరేడ్ మెట్ లో జరిగింది. సదరు యువకులు కాచిగూడ లో ఉంటున్న మైనర్ అమ్మాయిని కి గంజాయి అలవాటు చేసారు. మైనర్ అమ్మాయి గంజాయి మత్తులోకి దిగానే అత్యాచారం చేసారు. జరిగిన ఘోరాన్ని బాలిక తల్లికి చెప్పకుండా దాచిపెట్టింది. మైనర్ అమ్మాయి శరీరంలో మార్పులు రావడంతో గమనించి తల్లి నిలదీసింది. దాంతో జరిగిన ఘోరాన్ని తల్లికి వివరించింది. బాలిక తల్లి కాచీగూడ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నేరేడ్మెట్ కు బదిలీ చేసారు. పోలీసులు మైనర్ బాలికపై అత్యాచారం చేసిన యువకుల కోసం గాలిస్తున్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం గేట్ ముందు ధర్నా

రంగారెడ్డి కలెక్టరేట్: మధ్యాహ్న భోజన పథక న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలంటూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. రంగా రెడ్డి కొంగరకలాన్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు, జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్ కార్యాలయం లోపలికి గేట్ నుండి ఎవరు వెళ్లకుండా అడ్డంగా బెటాయించారు. కాసేపు ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ సంధర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేలు నెల జీతం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని వెంటనే అమలుచేయలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు సరియగు వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యాహ్న భోజనం అక్షయ పాత్ర ఫౌండేషన్ కు ఇవ్వడాన్ని విరమించుకోవలన్నారు. కార్మికులకు ఈఎస్ ఐ, పీఎఫ్ అమలుచేయలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో గుడ్డుకు సరిపడు బడ్జెట్ ఇవ్వాలన్నారు. ధరలకు అనుగుణంగా బిల్లులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.


# నీట్ పరీక్ష రద్దు చేయాలి

హైదరాబాద్: తక్షణమే జాతీయ స్థాయి నీట్ పరీక్షను రద్దుచేసి రాష్ట్రాల వారీగా నీటి పరీక్షను తిరిగి నిర్వహించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ డిమాండ్ చేశారు. పరీక్షలు పారదర్శకంగా జరగాలంటే రాష్ట్రస్థాయిలో నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడి పాపయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలను నిర్వహించడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) సంస్థ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తక్షణమే ఎన్టిఏ సంస్థను రద్దుచేసి, పేపర్ లీకేజికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్లమెంట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థి అనుమానస్పద మృతి

మేడ్చల్: శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి మల్లికార్జున13 చైతన్య పాఠశాల కె ఫోర్ క్యాంపస్లో ఈ బాలుడు ఏడవ తరగతి చదువుతున్నాడు. మెదక్ జిల్లా చిల్వెర గ్రామానికి చెందిన మాదవి, బీరప్ప తల్లిదండ్రులు, వీరి కుమారుడు మల్లికార్జున ను స్కూల్ లో చేర్పించారు.. రాత్రి అందరితో కలిసి భోజనం చేసి నిద్రపోయిన విద్యార్థి ఉదయం నిద్ర లేవలేదు. దీంతో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు బాలుడి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ నెల 28న వరంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన



హైదరాబాద్: ఈ నెల 28న వరంగల్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. నగరం అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. అభివృద్ధి పనులపై ఈనెల 28న హనుమకొండ కలెక్టరేట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. కూడా పరిధిలో చేపట్టబోయే అండర్ డ్రైనేజీ పనులతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వరంగల్‌లోనే సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

# రేపే సెమీస్ సమరం.. సిక్సర్లు, బైస్ ఇచ్చేది వీళ్లే

పొట్టి ప్రపంచ కప్‌లో కీలక మ్యాచ్‌లకు రేపటితో తెరలేవనుంది. కరీబియన్ గడ్డపై సూపర్ 8లో అదరగొట్టిన నాలుగు జట్లు ఫైనల్ బెర్తు కోసం హెూరాహెూరీగా తలపడనున్నాయి.
జూన్ 27న జరిగే తొలి సెమీస్‌లో అఫ్గనిస్థాన్ జట్టు దక్షిణాఫ్రికా ను ఢీ కొట్టనుండగా.. రెండో పోరులో మాజీ చాంపియన్ ఇంగ్లండ్‌తో భారత్ ఎదురుపడనుంది. గురువారంతో మొదలవ్వనున్న సెమీ ఫైనల్స్‌లో అంపైరింగ్ చేసే మ్యాచ్ అధికారుల పేర్లను అంతర్జాతీయ క్రికెట్ మండలి వెల్లడించింది.
ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియంలో దక్షిణాఫ్రికా, అఫ్గనిస్థాన్ మ్యాచ్ జరుగనుంది. ఉదయం 6 గంటలకు మొదలయ్యే ఈ గేమ్‌కు రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, నితిన్ మీనన్ ఫీల్డ్ అంపైర్లుగా ఎంపికయ్యారు. ఇక రిచర్డ్ కెటిల్‌బరో థర్డ్ అంపైర్‌గా, హసన్ రజా ఫోర్త్ అంపైర్‌గా వ్యవహరించనున్నారు. మ్యాచ్ రిఫరీగా రిచీ రిచర్డ్‌సన్‌ను ఐసీసీ సెలక్ట్ చేసింది. గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియం వేదికగా రాత్రి 9 గంటలకు టీమిండియా, ఇంగ్లండ్ ఫైట్ ఉంది. ఈ మ్యాచ్‌కు క్రిస్ గఫానే, రాడ్నీ టకర్‌లు అంపైరింగ్ చేయనున్నారు. జొయెల్ విల్సన్ థర్డ్ అంపైర్‌గా, పాల్ రీఫెల్ ఫోర్త్ అంపైర్‌గా.. జెఫ్రె క్రొవే మ్యాచ్ రిఫరీగా వ్యవహరించనున్నారు.
సంచలన విజయాలతో..



టీ20 వరల్డ్ కప్‌లో ఓటమెరుగని భారత జట్టు సెమీస్‌కు దూసుకెళ్లింది. జూన్ 24న ఆస్ట్రేలియాపై సూపర్ విక్టరీతో రోహిత్ సేన ఐసీసీ ట్రోఫీ వేటకు రెండడుగుల దూరంలో నిలిచింది. మరోవైపు సంచలన విజయాలతో ఆశ్చర్యపరుస్తున్న అఫ్గనిస్థాన్ జూన్ 25న బంగ్లాదేశ్‌కు షాకిచ్చింది. ఈ మెగా టోర్నీ చరిత్రలోనే తొలిసారి సెమీస్‌కు అర్హత సాధించింది.
ఇక గ్రూప్ 2లో జైత్రయాత్ర కొనసాగిస్తున్న దక్షిణాఫ్రికా ఉత్కంఠ పోరులో ఆతిథ్య వెస్టిండీస్‌ను మట్టికరిపించింది. జోస్ బట్లర్ సారథ్యంలోని డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ అయితే పసికూన అమెరికాపై రికార్డు విజయంతో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది.

# ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆస్ట్రేలియా డ్యాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్..

ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ వీడ్కోలు పలుకనున్నట్లు ప్రకటించారు. 2025లో జరిగి ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటానని.. తన అవసరం ఉందనుకుంటే మాత్రమే ఆడుతానన్నాడు. వార్నర్ 2023లో వరల్డ్ కప్‌ను గెలిచిన జట్టు ఆసిస్ జట్టులో డేవిడ్ వార్నర్ సభ్యుడు. జట్టు తరఫున అత్యధిక స్కోర్ సాధించిన ప్లేయర్ వార్నర్ కావడం విశేషం. ఈ మెగా టోర్నీలో 510 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు, రెండు సెంచరీలున్నాయి. వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో 500కు పైగా పరుగులు చేసిన మూడో ఆస్ట్రేలియన్ క్రికెటర్‌గా నిలిచాడు. వార్నర్ ఇప్పటికే టెస్ట్, వన్డే ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. తాజాగా టీ20ల నుంచి సైతం తప్పుకున్నట్లు ప్రకటించారు. రిటైర్మెంట్ అనంతరం జీవితాన్ని కుటుంబం కోసం కేటాయిస్తానని చెప్పాడు. కుటుంబానికి సమయాన్ని కేటాయించాల్సిన అవసరం వచ్చిందని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. టీ20ల్లో కొంతకాలం కొనసాగాలని భావించాడు. అయితే, టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా సూపర్-8 దశలో వెనుకపడింది. ఆఫ్ఘనిస్థాన్, భారత్ జట్ల చేతిలో పరాజయం పాలవడంతో వార్నర్ తన నిర్ణయంపై పునరాలోచించాడు. ఈ టోర్నీలో ఆశించిన స్థాయిలో బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అయితే, వచ్చే



ఏడాది జరిగే 50 ఓవర్ల వన్డే క్రికెట్ ఫార్మాట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ వరకు అందుబాటులో ఉంటానని చెప్పారు. తన అవసరం ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తే..జట్టులో తనకు స్థానం కల్పించవచ్చ న్నాడు. ఇదిలా ఉండగా.. వార్నర్ కెరీర్‌లో 112 టెస్టులు ఆడి 44.58 సగటుతో 8,766 పరుగులు చేశాడు. ఇందులో 26 సెంచరీలు, 36 హాఫ్ సెంచరీలున్నాయి. టెస్టుల్లో అత్యధిక స్కోరు 335 నాటౌట్. ఇక వన్డేల్లో ఇప్పటి వరకు 161 మ్యాచ్‌లు ఆడి.. 45.30 సగటుతో 6,932 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 110 మ్యాచ్‌లల్లో 3,277 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ.. సెమీస్‌లోకి ఆఫ్ఘనిస్తాన్ .. ఆసీస్ ఆశలు గల్లంతు

కింగ్‌స్టన్: టీ20 వరల్డ్‌కప్‌లో అద్భుత ప్రదర్శన ఇస్తున్న ఆఫ్ఘనిస్తాన్.. ఇవాళ మరో సంచలన విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ 1లో భాగంగా ఇవాళ బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 8 రన్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ గెలుపొందింది.
దీంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు .. వరల్డ్‌కప్ సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే రెండు పాయింట్లు మాత్రమే సాధించిన ఆస్ట్రేలియా జట్టు టోర్నీ నుంచి ఔట్ అయ్యింది. ఆఫ్ఘనిస్తాన్ విక్టరీతో ఆసీస్ సెమీస్ ఆశలు గల్లంతు అయ్యాయి. బంగ్లా బ్యాటర్ లింటన్ దాస్ చేసిన పోరాటం వృథా అయ్యింది. అతను 54 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 5 వికెట్ల నష్టానికి కేవలం 115 రన్స్ మాత్రమే చేసింది. ఆఫ్ఘన్ బ్యాటర్లలో గుర్బాజ్ అత్యధికంగా 43 రన్స్ చేశాడు. అయితే స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ తడబడింది. క్రమక్రమంగా వికెట్లను కోల్పోయింది. దీనికి తోడు వర్షం రావడంతో మ్యాచ్ మరీ ఆసక్తికరంగా మారింది. డక్ వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఓ దశలో బంగ్లాదేశ్ ఆధిక్యంలో ఉన్నది. కానీ మళ్లీ వర్షం నిలిచిపోవడంతో మ్యాచ్‌ను రీస్టార్ట్ చేశారు. బంగ్లా బ్యాటర్ లింటన్ దాస్ .. ఒంటరి పోరాటం చేశాడు. ఒకవైపు వికెట్లు పడిపోతున్నా.. అతను మాత్రం నిలకడగా షాట్లు కొడుతూ జట్టును టార్గెట్ దిశగా తీసుకెళ్లాడు.
మిడిల్ ఓవర్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కీలకమైన వికెట్లను



తీశాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. ఒకవేళ డక్ వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం బంగ్లాదేశ్ గెలిస్తే, అప్పుడు రన్‌రేట్ ఆధారంగా ఆ జట్టు సెమీస్‌కు వెళ్లే అవకాశాలు ఉండే. కానీ 19 ఓవర్లలో 114 టార్గెట్‌ను బంగ్లాకు సెట్ చేశారు. అయితే మరో ఏడు బంతులు మిగిలి ఉండగానే, బంగ్లాదేశ్ జట్టు 105 రన్స్‌కే ఆలౌట్ అయ్యింది. దీంతో ఆఫ్ఘనిస్తాన్ సంచలన విక్టరీతో సెమీస్‌లోకి వెళ్లింది. లింటన్ దాస్ 54 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు.
గురువారం జరిగిన తొలి సెమీస్‌లో సౌతాఫ్రికాను ఆఫ్ఘనిస్తాన్ ఢీకొంటుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం ఆరు గంటలకు ప్రసారం కానున్నది. ఆ రోజు రాత్రి 8 గంటలకు ఇండియా, ఇంగ్లండ్ మధ్య రెండో సెమీస్ జరగనున్నది.

# మూడు వరల్డ్ రికార్డులు సృష్టించిన రోహిత్ శర్మ

సెయింట్ లూసియా: హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ.. ఒకే ఒక్క మ్యాచ్‌లో మూడు ప్రపంచ రికార్డులను నెలకొల్పాడు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన గ్రూప్ 2 మ్యాచ్‌లో అతను ఆ రికార్డులను నమోదు చేశాడు.
సెయింట్ లూసియాలో జరిగిన మ్యాచ్‌లో.. మిచెల్ స్టార్క్, జోష్ హేజల్‌వుడ్ లాంటి ఆసీస్ పేస్ బౌలర్లు చితక్కొట్టాడు. 41 బంతుల్లో 92 రన్స్ చేసిన రోహిత్ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ స్ట్రయిక్ రేట్ 224.39గా ఉంది. రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో రెండు కొత్త ప్రపచం రికార్డులను సెట్ చేశాడు. టీ20 క్రికెట్‌లో 200 సిక్సర్లు కొట్టిన తొలి ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ ప్రత్యర్థి దేశంపై అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా కూడా నిలిచాడతను. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన క్రికెటర్‌గా తొలి స్థానంలో ఉన్నాడు. రోహిత్ ఇప్పటి వరకు టీ20ల్లో 4165 రన్స్ స్కోర్ చేశాడు. బాబర్ ఆజమ్ 4145, విరాట్ కోహ్లీ 4103 రన్స్ చేశారు.
ప్రత్యర్థి జట్టుపై అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్లలో..
132 రోహిత్ శర్మ వర్సెస్ ఆస్ట్రేలియా
130 క్రిస్ గేల్ వర్సెస్ ఇంగ్లండ్
88 రోహిత్ శర్మ వర్సెస్ విండీస్
87 క్రిస్ గేల్ వర్సెస్ కివీస్
86 అఫ్రిది వర్సెస్ శ్రీలంక

**టీ20ల్లో ఫాస్టెస్ట్ 50**
12 యువరాజ్ సింగ్ వర్సెస్ ఇంగ్లండ్ 2007
18 బంతుల్లో కేఎల్ రాహుల్ వర్సెస్ స్కాట్‌లాండ్ 2021
18 సూర్యకుమార్ యాదవ్ వర్సెస్ సౌతాఫ్రికా 2022
19 గౌతం గంభీర్ వర్సెస్ నాగపూర్ 2009
19 రోహిత్ శర్మ వర్సెస్ ఆస్ట్రేలియా 2024

**టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు**
101 సురేశ్ రైనా వర్సెస్ సౌతాఫ్రికా 2010
92 రోహిత్ శర్మ వర్సెస్ ఆస్ట్రేలియా 2024
89 విరాట్ కోహ్లీ వర్సెస్ విండీస్ 2016

**టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు(కెప్టెన్లు)**
98 క్రిస్ గేల్ వర్సెస్ ఇండియా 2010
92 రోహిత్ శర్మ వర్సెస్ ఆస్ట్రేలియా 2024
88 క్రిస్ గేల్ వర్సెస్ ఆస్ట్రేలియా 2009

# కాబూలీల కొత్త చరిత్ర

### చరిత్రాత్మక విజయంతో తొలిసారి ప్రపంచ కప్ సెమీస్‌కు
### కీలక పోరులో బంగ్లాదేశ్‌పై ఉత్కంఠ విజయం
### రషీద్, నవీనుల్ సూపర్ బౌలింగ్
### మెగాటోర్నీ నుంచి ఆసీస్ ఔట్



'గ్రూప్ స్టేజ్ దాటితే గొప్ప, సూపర్ 8కు వస్తే అదృష్టం!!' ఇదీ ఇన్నాళ్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు మీద ఉన్న భావన. కానీ కరేబియన్ గడ్డపై కాబూలీలు కొత్త చరిత్ర లిఖించారు. గతేడాది వన్డే ప్రపంచకప్‌లో అంచనాలకు మించి రాణించిన ఆ జట్టు తాజాగా టీ20 ప్రపంచకప్‌లోనూ అదరగొడుతోంది. తాలిబన్ల చెరలో నలిగిపోతున్న ఆ దేశ భావితరానికి 'దిక్సూచి'గా నిలుస్తూ తొలిసారి ఓ ఐసీసీ టోర్నీలో సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లి తమ దేశంలో ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకోవాలనుకుంటున్న కుర్రాళ్లకు కొత్తదారి చూపారు. సూపర్-8లో బంగ్లాదేశ్‌తో చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో బ్యాట్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయినా తమకు అచ్చొచ్చిన బంతితో మాత్రం సత్తాచాటారు. చేసింది స్వల్ప స్కోరే అయినప్పటికీ కాబూలీ బౌలర్ల 'పట్టు'దల ముందు బంగ్లా పులులు తోకముడవక తప్పలేదు. చరిత్రాత్మక విజయంతో కంగారూల దింపుడుగల్లం ఆశలపై నీళ్లు చల్లిన అఫ్గానులు.. గురువారం (జూన్ 27) దక్షిణాఫ్రికాతో జరిగే తొలి సెమీస్‌లో అమీతుమీ తేల్చుకోనున్నారు.
కింగ్‌స్టౌన్ (సెయింట్ లూసియా): టీ20 ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్ సంచలనాల జైత్రయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ టోర్నీలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లకు షాకిచ్చిన ఆ జట్టు సెమీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను 8 పరుగుల (డక్‌వర్త్ లూయిస్ విధానంలో)తో ఓడించి ఐసీసీ టోర్నీలలో తొలిసారి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. వర్షం కారణంగా 19 ఓవర్లలో 114 పరుగులకు కుదించిన ఛేదనలో బంగ్లాదేశ్ 17.5 ఓవర్లలో 105 పరుగుల వద్దే ఆగిపోయింది. రషీద్ ఖాన్ (4/23), 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' నవీనుల్ హక్ (4/26) బంగ్లాను కట్టడిచేశారు. లిటన్ దాస్ (49 బంతుల్లో 54 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా బంగ్లాకు పరాభవం తప్పలేదు. మొదట బ్యాటింగ్‌కు వచ్చిన అఫ్గాన్ నిర్ణీత ఓవర్లలో 115 పరుగులే చేయగలిగింది. రెహ్మనుల్లా గుర్బాజ్ (55 బంతుల్లో 43, 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.
బ్యాట్‌తో విఫలం..
టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్ గత మ్యాచ్‌ల కంటే భిన్నంగా సాగింది. బంగ్లా బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ బంతులతో కట్టడి చేయడంతో ఓపెనర్లకు పరుగుల రాక కష్టమైంది. 29 బంతులాడిన జద్రాన్ 18 పరుగులే చేశాడు. గుర్బాజ్ కూడా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు.
అజ్మతుల్లా (10) విఫలమయ్యాడు. బంగ్లా స్పిన్నర్ రిషద్ హెూసెన్ (3/26) జద్రాన్‌తో పాటు ప్రమాదకర గుల్బాదిన్‌ను ఔట్ చేశాడు. 16 ఓవర్ల పాటు క్రీజులో ఉన్నా గుర్బాజ్ వేగంగా ఆడలేకపోయాడు. అతడూ రిషద్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. ఆఖర్లో కెప్టెన్ రషీద్ (10 బంతుల్లో 19 నాటౌట్, 3 సిక్సర్లు)మెరుపులతో ఆ జట్టు మూడంకెల స్కోరును దాటింది.
బంతితో సూపర్ హిట్..
బ్యాట్‌తో విఫలమైనా బంతితో మాత్రం అఫ్గాన్ అదరగొట్టింది. రెండో ఓవర్లోనే ఫరూఖీ.. తాంజిద్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని బంగ్లా వికెట్ల పతనానికి తెరతీశాడు. నవీనుల్ మూడో ఓవర్ వరుస బంతుల్లో శాంటో (5), షకిబ్ అల్ హసన్(0)ను పెవిలియన్‌కు చేర్చి ఆ జట్టును దెబ్బతీశాడు. రషీద్ రంగ ప్రవేశంతో బంగ్లా పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యి మీద పడ్డట్టైంది. సౌమ్య సర్కార్ (10), తౌవిద్ (14), రిషద్ (0) అతడి స్పిన్ మాయకు కుదేలయ్యారు. లిటన్ పోరాడినా నవీనుల్ లోయరార్డర్ పని పట్టి అఫ్గాన్‌ను సెమీస్‌కు చేర్చాడు.
మిన్నంటిన సంబరాలు
టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై చారిత్రక విజయం సాధించిన వేళ అఫ్గానిస్థాన్‌లో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. ఐసీసీ మెగాటోర్నీల్లో తొలిసారి తమ దేశ జట్టు సెమీస్‌కు అర్హత సాధించడంతో ఫ్యాన్స్ పెద్ద ఎత్తున రోడ్లమీదికి వచ్చి సంతోషంలో మునిగితేలారు. ఈ సందర్భంగా తమ దేశ క్రికెట్‌కు సహకరించిన బీసీసీఐకి తాలిబన్ ప్రభుత్వం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.
1 ఐసీసీ టోర్నీలలో సెమీఫైనల్ చేరడం అఫ్గానిస్థాన్‌కు ఇదే తొలిసారి.

# టీ20 ప్రపంచకప్ సెమీస్‌లోకి టీమ్‌ఇండియా..

## ఆస్ట్రేలియాపై ప్రతీకారం తీర్చుకున్న భారత్

### ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం
### సెమీస్‌లోకి టీమ్‌ఇండియా
### భయపెట్టిన ట్రావిస్ హెడ్
### అఫ్గాన్ చేతిలో ఆసీస్ సెమీస్ బెర్తు!



ఆస్ట్రేలియాపై భారత్ కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. ఐసీసీ మెగాటోర్నీల్లో తమకు కొరకరాని కొయ్యగా మారిన కంగారూల పీక మణుస్తూ విజయదుందుభి మోగిం చింది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ సగర్వంగా సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. అపజయమెరుగని టీమ్‌ఇండియా గ్రూపు-1లో అగ్రస్థానంతో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌తో అమీతుమీకి సిద్ధమైంది. రోహిత్‌శర్మ 'హిట్‌మ్యాన్' ఇన్నింగ్స్‌తో ఆసీస్‌ను కంగారెత్తిం చాడు. స్టార్ పేసర్ స్టార్క్‌ను చీల్చిచెండాడుతూ రోహిత్ కొట్టిన సిక్స్‌లకు స్టేడియం హెూరెత్తిపోయింది. కోహ్లీ విఫలమైనా ఆ ప్రభావం కనిపించ కుండా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కదంతొక్కగా, సూర్యకుమార్, దూబే, పాండ్యా దంచుడుతో భారత్ భారీ స్కోరు అందుకుంది. లక్ష్యఛేదనలో హార్డ్‌హిట్టర్ వార్నర్ ఆదిలోనే నిష్క్రమించినా..ట్రావిస్ హెడ్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో మరోమారు భయపెట్టే ప్రయత్నం చేశాడు. కానీ అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్ విజృంభణతో ఆసీస్ గెలుపు వాకిట బోల్తా కొట్టింది. తాజా ఓటమితో సెమీస్ రేసు నుంచి ఆసీస్ అనధికారికంగా నిష్క్రమించినట్టే! బంగ్లాదేశ్-అఫ్గానిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లో కాబూలీలు విజయం సాధిస్తే కంగారూల కథ కంచికే చేరినట్లే అవుతుంది.
సెయింట్‌లూసియా: గత రెండు ఐసీసీ టోర్నీ (డబ్ల్యూటీసీ, వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్)లలో భారత 'కప్పు కల'ను అడ్డుకున్న ఆస్ట్రేలియాపై టీమ్‌ఇండియా బదులు తీర్చుకుంది. సెమీస్ రేసులో నిలవాలంటే ఆ జట్టుకు అత్యంత కీలకమైన మ్యాచ్‌లో కంగారూలను 24 పరుగుల తేడాతో ఓడించింది. సెయింట్‌లూసియా వేదికగా ఇరు జట్ల మధ్య సాగిన 'హై స్కోరింగ్ థ్రిల్లర్'లో భారత్‌దే పైచేయి అయింది.
చాలాకాలం తర్వాత భారత సారథి రోహిత్ శర్మ (41 బంతుల్లో 92, 7 ఫోర్లు, 8 సిక్సర్లు) తనలోని 'హిట్‌మ్యాన్'ను బయటకు తీసి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడటంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ (16 బంతుల్లో 31, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 27 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్సర్లు) వేగంగా ఆడారు. భారీ ఛేదనలో ఆస్ట్రేలియా దీటుగానే బదులిచ్చింది. ట్రావిస్ హెడ్ (43 బంతుల్లో 76, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) మరోసారి భారత్ పాలిట విలన్‌గా మారినా చివర్లో మన బౌలర్లు రాణించి ఆసీస్‌ను దెబ్బకొట్టడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 181/7కే పరిమితమైంది. రోహిత్‌కే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.
హిట్‌మ్యాన్ షో..
టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ రెండో ఓవర్లోనే కోహ్లీ(0) వికెట్ కోల్పోయింది. హెజిల్‌వుడ్ వేసిన షాట్ బాల్‌ను ఆడబోయిన కోహ్లీ టిమ్ డేవిడ్ వెనక్కి పరుగెడుతూ క్యాచ్ అందుకోవడంతో మరోసారి డకౌట్ అయ్యాడు. కానీ ఆ తర్వాతి ఓవర్ నుంచే మొదలైంది అసలు కథ. స్టార్క్ వేసిన మూడో ఓవర్లో రోహిత్ 6, 6, 4, 6, 6 తో 29 పరుగులు పిండుకుని ఈ మ్యాచ్‌లో తన విధ్వంసం ఎలా ఉండనుందో చెప్పకనే చెప్పాడు.
ఆరో ఓవర్లో రోహిత్ బాదుడుకు బలైంది కమిన్స్. ఓ సిక్సర్, రెండు బౌండరీలతో 15 రన్స్ రాబట్టిన హిట్‌మ్యాన్ 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. 5 ఓవర్లలో భారత్ స్కోరు 52-1 గా ఉంటే అందులో రోహిత్‌వే 50 రన్స్ కావడం విశేషం. మార్ష్ వ్యూహం మార్చి జంపాకు బంతినిచ్చినా రోహిత్ రెండు సిక్సర్లతో అతడికి స్వాగతం పలికాడు. స్టోయినిస్ 8వ ఓవర్లో మూడో బంతికి డీప్ బ్యాక్‌వర్డ్ స్కేర్ మీదుగా కొట్టిన సిక్సర్‌ను అయితే చూసి తీరాల్సిందే. ఇదే ఓవర్లో షాట్ ఆడబోయిన పంత్ (15) హెజిల్‌వుడ్‌కు క్యాచ్ ఇవ్వడంతో 87 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.
సూర్య, హార్దిక్ దూకుడు..
పంత్ వెనుదిరిగినా అతడి స్థానంలో వచ్చిన సూర్యతో కలిసి రోహిత్ వేగంగా ఆడటంతో రన్‌రేట్ ఓవర్‌కు 10.5కు తగ్గకుండా పరుగులు పెట్టింది. అయితే 90లలోకి వచ్చిన రోహిత్.. 12వ ఓవర్లో స్టార్క్ వేసిన యార్కర్ లెంగ్త్ డెలివరీని ఆడబోయి అది కాస్తా మిస్ అయి వికెట్లను తాకడంతో శతకానికి 8 పరుగుల దూరంలో ఔట్ అయ్యాడు. రోహిత్ పెవిలియన్ చేరాక కాసేపటికే సూర్య సైతం ఆఫ్‌సైడ్‌కు ఆవలగా వెళ్తున్న బంతిని ఆడబోయి కీపర్ మాథ్యూవేడ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆఖర్లో దూబె (28), హార్దిక్ దూకుడుతో భారత్ 200 పరుగుల మార్కును దాటింది.
మళ్లీ అతడే..!
భారీ ఛేదనలో ఆసీస్ మొదటి ఓవర్లోనే డేవిడ్ వార్నర్ (6) వికెట్ కోల్పోయింది. కానీ ఐసీసీ టోర్నీలలో 'భారత్‌కు విలన్'గా మారిన ట్రావిస్ హెడ్ మరోసారి రెచ్చిపోయాడు. ఆసీస్ సారథి మిచెల్ మార్ష్ (37) తో కలిసి భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అర్ష్‌దీప్ 3వ ఓవర్లో మార్ష్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను వదిలేయడంతో అతడికి లైఫ్ దక్కింది. అదే ఓవర్లో అతడు 4,6 కొట్టాడు.
ఇక బుమ్రా వేసిన 4వ ఓవర్లో హెడ్ 3 బౌండరీలతో బాదుడుకు శ్రీకారం చుట్టాడు. హార్దిక్‌ను లక్ష్యంగా చేసుకున్న హెడ్.. అతడి బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. కుల్‌దీప్ 9వ ఓవర్లో మార్ష్ ఇచ్చిన క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద అక్షర్ అద్భుతంగా అందుకోవడంతో 81 పరుగులు రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. హార్దిక్ 9వ ఓవర్లో 3 ఫోర్లతో హెడ్ 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఉన్నంతసేపు మెరుపులు మెరిపించిన మ్యాక్స్‌వెల్ (20)ను కుల్‌దీప్ బౌల్డ్ చేశాడు. స్టోయినిస్ (2)ను అక్షర్ బోల్తా కొట్టించాడు.
బ్రేక్ ఇచ్చిన బుమ్రా
ఆసీస్‌ను లక్ష్యం దిశగా తీసుకెళ్తున్న హెడ్‌ను ఆపేందుకు రోహిత్ వ్యూహం మార్చి బుమ్రాకు బంతినందించాడు. 17వ ఓవర్లో బుమ్రా వేసిన మూడో బంతిని షాట్ ఆడబోయినా అది మిస్ అయినా కవర్స్‌లో రోహిత్ మాత్రం క్యాచ్‌ను మిస్ చేయలేదు. తర్వాతి ఓవర్లోనే వేడ్ (1)తో పాటు ప్రమాదకర టిమ్ డేవిడ్ (15)ను అర్ష్‌దీప్ ఔట్ చేయడంతో ఆసీస్ ఓటమి ఖరారైంది.
1 అంతర్జాతీయ టీ20ల్లో 150 విజయాలు సాధించిన తొలి జట్టుగా భారత్ నిలిచింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**